స్థాపితం 1925, రిజిస్టర్డ్ నం. H 45

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి 13, సంచిక 263 | హైదరాబాద్; 24 - 10 - 1960 సోమవారం | 4 పేజీలు 7 నయాపైసలు

ఇంధన తైలాల ధరల తగ్గింపు

అరబ్ రాజ్యాల వైముఖ్యం

బీరుట్, అక్టోబర్ 23: అంతర్జాతీయ నూనె కంపెనీలు ఈమధ్య ఇంధన తైలాల ధరలలో చేసిన తగ్గింపుల నూనె ఉత్పత్తి దేశాల ప్రభుత్వాలు గుర్తించరాదన్న ప్రతిపాదనను రెండవ అరబ్ పెట్రోలియమ్ మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు బలపరచారు

15 దేశాలనుండి 550 మంది ప్రతినిధులుపాల్గొన్న ఈ సభాంతంలో విడుదల చేయబడిన పత్రికా ప్రకటనలో ఈ అంశం స్పష్టంచేయబడినది. నూనె సాకర్యాల కల్పన పద్దుల అభివృద్ధికరచేందుకు అరబ్ ప్రభుత్వాలు చేస్తున్న కృషికిగూడా మద్దతు యివ్వబడినది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ

నూతన కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, అక్టోబరు 23: ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ నూతన కార్యవర్గ సమావేశం ఈరోజు అకాడమీ కార్యాలయంలో కేంద్రమంత్రి డాక్టర్ శ్రీ వి. గోపాలరెడ్డి అధ్యక్షతన జరిగినది. అకాడమీ కార్యదర్శిగా శ్రీ దేవులపల్లి రామానుజరావు, ఎం పి; సహాయకార్యదర్శిగా డా॥ శ్రీ వి. రామరాజు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు ఆర్థికసంఘానికి శ్రీ నార్ల వెంకటేశ్వరరావు ఎన్నికైనారు. ఇందులో మిగతా సభ్యులు శ్రీనరోత్తమరెడ్డి, శ్రీబోయిభీమన్నగారలు.

నేటిసంక్షుభిత పరిస్థితుల్లో పెరుగుచున్న సమితి ప్రాబల్యం

పురుషోత్తమదాస్ టాండన్ దేశసేవ

ప్రధాని నెహ్రూ ప్రశంస: రాష్ట్రపతిచే సన్మాన సంచిక సమర్పణ

అలహాబాద్, అక్టోబర్ 23

రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాదు ప్రత్యేకరైలులోనేడిక్కడికి వచ్చారు. హిందీకి, దేశానికి మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీపురుషోత్తందాస్ టాండన్ (78) చేసినసేవకు వారికి ప్రత్యేక సంచికను బహూకరించగలరు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీబూర్గుల రామకృష్ణారావు, మేయర్ శ్రీపాండే అభినందన గ్రంథ సమితి అధ్యక్షుడు శ్రీసుమిత్రానందన్, పంత్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సి. బి. గుప్త వారికిస్వాగత మిచ్చారు.

నేటి సాయింత్రం జరిగిన ప్రత్యేక సమావేశంలో ప్రస్తుతం అస్వస్థులుగా ఉన్న శ్రీటాండన్‌కు సన్మాన సంచిక సమర్పించబడింది.

రాత్రి రాష్ట్రపతి రైలులో ఢిల్లీకి బయలుదేరారు.

టాండన్ సేవలకు ప్రముఖుల జోహార్లు

ప్రధాని నెహ్రూ ఒక సందేశంలో తాను భిన్నించినసమయంలో కూడా శ్రీటాండన్ అంటే తనకు గౌరవం, ప్రేమ ఉండేవనీ, అలాంటి పూర్వమిత్రునికి రాష్ట్రపతిచే సన్మానసంచిక సమర్పించ బడుతుండటం అభినందనీయమనీ అన్నారు.

ఉత్తర ప్రదేశ్ గవర్నర్ శ్రీబూర్గుల రామకృష్ణారావు, ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ ప్రభృతులనేకులు ఆయన దేశానికీ, హిందీ వ్యాప్తికీ చేసిన కృషిని ప్రశంసిస్తూ సందేశాలు పంపారు.

అల్జీరియావిషయమై సోవియట్ జోక్యం

ఖ్రెంచి అధ్యక్షుడు చార్లెస్ డిగాలీ తీవ్ర విమర్శ

కాన్స్, అక్టో 23

అల్జీరియా పరిస్థితిలో జోక్యం కలిగించు కోవాలని ప్రయత్నిస్తున్నందుకు ఖ్రెంచి అధ్యక్షుడు చార్లెస్ డిగాలీ నేడు సోవియట్ యూనియన్‌ను తీవ్రముగా విమర్శించారు.

సోవియట్ లేక చైనాజోక్యాన్ని ప్రోత్సహించ వలదని ప్రెసిడెంటు ట్యునీషియా, మొరాకోలకు హెచ్చరిక చేశారు.

సోవియట్ ప్రధాని కృశ్చేవ్ కొద్దిరోజుల క్రితం అల్జీరియాలోని తాత్కాలిక ప్రభుత్వాన్ని గుర్తించినట్లు ప్రకటించాడు.

నేటి ప్రసంగం చాల ప్రమాదకరముగా తయారయిందని డిగాలీ అన్నారు. అల్జీరియాలో జోక్యము చేసుకోవాలంటున్న దేశాన్ని తీవ్రముగా విమర్శించారు.

సమాజాభివృద్ధి బ్లాకులలో బాలదినోత్సవం

"పాఠశాలాభివృద్ధి"

కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ

న్యూఢిల్లీ, అక్టోబరు 23

సమాజాభివృద్ధి బ్లాకులలో యీ సంవత్సరపు బాలదినోత్సవ సందర్భములో "పాఠశాలాభివృద్ధి" కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తారు.

ఈ కార్యక్రమం నిర్వహించేందుకు బ్లాక్ పంచాయితీ సమితి, గ్రామ పంచాయితీ ఏర్పాటు చేసే అనధికార సంఘాలకు సహాయపడేందుకు విద్యాశాఖా సిబ్బందికి పూర్తి సహకారమివ్వవలసిందని బ్లాకు సిబ్బందిని కోరడమయింది.

సగదు రూపంలోనూ, వస్తురూపంలోనూ వచ్చే విరాళాల ద్వారా ఇప్పుడున్న ప్రాథమిక పాఠశాలా భవనాలకు 1960 నవంబరు 14 తో ఆఖరయ్యే పక్షం రోజుల్లో నూ మరమ్మతులు చేస్తారు. వెల్ల వేస్తారు. అదనముగా ఫర్నిచరూ, బోధన సామగ్రులూ అమరుస్తారు. క్రీడా సామగ్రి ఏర్పాటు చేస్తారు.

పేద విద్యార్థులకు ఇచ్చేందుకుగాను వస్త్రాలూ, పుస్తకాలూ, పలకలూ వసూలు చేస్తారు. వీలైనచోట్ల గ్రామ పాఠశాలలకు అదనముగా భవనాలు నిర్మించడానికి, ఆట మైదానాలు ఏర్పాటు చేయడానికికూడా కృషి సాగుతుంది.

నవంబరు 14వ తేదీ ఉదయము పాఠశాలా ఆవరణను ప్రత్యేకముగా పరిశుభ్రపరుస్తారు. ఆ రోజున తల్లిదండ్రులు-బాలల దినోత్సవం జరుపుతారు. అంతకుముందు పక్షం రోజులలోను నిర్వహించిన కార్యక్రమాల ఫలితాలను సమీక్షించి, గ్రామ పాఠశాలను ఇకముందు ఇతోధికముగా అభివృద్ధి చేసేందుకు పథకాలను రూపొందించేందుకు ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

1952 లో యీ కార్యక్రమాన్ని అమలుజరపడం ప్రారంభించినది లగాయితు సమాజాభివృద్ధి ప్రాంతాలలోని ప్రజలు బాల దినోత్సవాన్ని సముచితంగా జరుపుకుంటున్నారు.

ప్రపంచ మానవాళికి ఆశాజనకంగా ఉన్నదనిరాష్ట్రపతి ఉద్ఘాటన

శాంతియుత సహజీవనం, సంప్రదింపులద్వారా వివాదాల పరిష్కారమే అనుసరణీయమని వివరణ

కొత్తఢిల్లీ, అక్టోబర్ 23

వర్తమాన ప్రపంచ సమస్యల శాంతియుత పరిష్కారంలో ఎట్టి యిబ్బందులు చిక్కులుఉన్నా ఐక్యరాజ్యసమితే ఈ జటిలమైన సమస్యల పరిష్కారానికి ఉత్తమ సాధనమని సర్వేసర్వత్రా గుర్తింపబడినదని రాష్ట్రపతి డాక్టర్ ప్రసాదు నేడు పేర్కొన్నారు.

సమితి దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలనుద్దేశించి యిచ్చిన సందేశంలో కాంగో సమస్యనుగూర్చి ప్రస్తావించారు. జటిలమైన అంతర్జాతీయ సమస్యగా తయారై కూర్చున్న కాంగో వ్యవహారాన్ని సవ్యంగా పరిష్కరించడానికి సమితి ఎలా కృషి చేస్తున్నది వివరించారు.

"ఐక్యరాజ్య సమితి ఏర్పడి పదిహేను సంవత్సరాలయింది. ఈ పదిహేను ఏండ్లలో ఇప్పుడున్నంతగా దాని ప్రాధాన్యం ఎప్పుడూ పెరగలేదు. ప్రతి ఒక్కరూ దీని అవసరాన్ని నేడు గుర్తిస్తున్నారంటే ఇది ఆహ్వానింపదగిన పరిణామమేను" అని రాష్ట్రపతి తమ సందేశంలో తెలిపారు. ప్రపంచంలో స్వతంత్ర రాజ్యాల సంఖ్య పెరిగినది. ఇప్పుడది 99 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. దీని ప్రాధాన్యం నేడు ఊహింపరానంతగా పెరుగుతున్నది. అన్నిరకాల అంతర్జాతీయ వివాదాల శాంతియుతంగా విజయవంతంగా పరిష్కరించడానికి నేడు ప్రపంచానికిగల ఆశాజ్యోతి సమితి ఒక్కటే.

రాష్ట్రపతి తమ సందేశంలో ఇంకా ఇలా తెలిపారు:-

భావ స్వాతంత్ర్యం పూర్తిగా సంపూర్ణంగా ఉండవలసినదే. తాత్విక విభేదాలు భిన్నజాతులమధ్య ఉండటంలో నష్టంలేదు. శాంతియుత సహజీవనం ప్రపంచపు భిన్న దేశాలమధ్య తప్పనిసరి అవశ్యకత. అన్నిజాతులు దీన్ని అంగీకరించకతప్పదు. యుద్ధాలు దురాక్రమణ జాతులమధ్య వివాదాల పరిష్కారానికి సాధనకాదని గుర్తింపబడు రోజు రాకమానదు. సమితి ఎదుర్కొంటున్న ముఖ్యమైన సమస్యలలో నిరాయుధీకరణ ఒకటి. దీని క్రమ పరిష్కారంపైనే ప్రపంచ దేశాల భవిష్యత్తు సమితి భవిష్యత్తుపై ఆధారపడి వున్నది.

సమితి ఆశయాలలోను నిర్మాణమవలిలోను భారతీయులకు పూర్తివిశ్వాసం ఉన్నది. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా యీ నియమావళిని మార్చవలసిన అగత్యంవుంటే వుండవచ్చును.

గుర్తింపు ఉపసంహరింపబడిన ఉద్యోగుల సంఘాలు

తిరిగి పరిగణనలోనికి తీసుకోవాలని అభ్యర్థన

కాన్పూర్, అక్టోబర్ 23

కొంతకాలం క్రితం జరిగిన కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం గుర్తింపును ఉపసంహరించుకున్న ఉద్యోగుల సంఘాల తిరిగి గుర్తించాలని ఉద్యోగాలనుండి తాత్కాలికంగా లేక శాశ్వతంగా తొలగించిన ఉద్యోగుల తిరిగి పనిలోకి తీసుకోవాలని భారతీయ మజ్దూర్ సంఘ ప్రధాన కార్యదర్శి డి. బి. తెంగడి కోరారు.

ప్రభుత్వం మరియు ఉద్యోగుల మధ్య సుహృద్భావ వాతావరణం ఏర్పడుటకు ఇది అవసరమన్నారు. వీరు.

135 మంది బాలూబా తెగవారి మృతి

లుసాకా, అక్టో 23

ఉత్తర రొడేషియా సరిహద్దులో కటాంగా రాష్ట్రంలోని మిలింగ్ వద్ద నాలూబా తెగలవారికి, పోలీసులకు జరిగిన ఘర్షణలో 135 మంది బాలూబా తెగవారు మరణించారు.

గత గురువారంనాడు ఇక్కడ ఈ ఘర్షణ జరిగినది.

ఈఏడు వరిపంట బాగా చేతికి వచ్చే అవకాశం

కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ దేశ్‌ముఖ్ వెల్లడి

మద్రాసు, అక్టోబరు 23

దేశపు పెక్కు ప్రాంతాలలో కాటకాలు, వరదలు ఈ సంవత్సరం కల్గినా, వరిపంట బాగానే పండుతున్నదని కేంద్ర వ్యవసాయ మంత్రి డా॥ పంజాబ్ రావు దేశ్‌ముఖ్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఆహారముగా గోధుమ వాడకము పెరిగింది కావున, ఈయేడు బియ్యం విషయమై నేనుమనం స్వయం సమృద్ధతను అందుకోగలమని తాము విశ్వసిస్తున్నామన్నారు వీరు.

మద్రాస్ నగరానికి డాక్టర్ దేశ్‌ముఖ్ వచ్చారు. ఇక్కడ ఒక రోజు మాత్రమే ఉంటారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతుల అనుసరిస్తున్నారని, అందువల్ల వరి పంట బాగా చేతికి వచ్చే అవకాశం కలదని వీరు సూచించారు. పంటలు బాగా పండి, ధరలు తగ్గడం ప్రారంభిస్తే ప్రభుత్వం రైతులకు ప్రయోజనాలు కాపాడలేదేమోననే భయం తమకు ఉన్నదన్నారు. రైతులకు తమ పెట్టుబడికి, కృషికి తగు ప్రతిఫలం లభించకపోతే ప్రోత్సాహం నశించి, ముందుముందు వ్యవసాయపు పనులు ఉత్సాహంతో చేయలేరని కేంద్ర వ్యవసాయ మంత్రి అభిప్రాయపడినారు. ఇతర సరుకుల ధరల దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ ఉత్పత్తుల కనీస ధరల నిర్ణయించడం తగునన్నారు. వ్యవసాయదారులకు ప్రోత్సాహకరంగా ధరలు ఉంచే విషయమై ప్లానింగ్ కమిషన్ ఆలోచించడానికి ఒప్పుకున్నదన్నారు.

నవఖాలీ జిల్లాకు కల్గిన ఉప్పెన తుఫాను

4 వేల మంది మరణం

5 వేల ఇండ్ల ధ్వంసం

రావల్పిండి, అక్టో 23

తూర్పు పాకిస్తాన్‌లో యీమధ్య సంభవించిన తుఫాను మరియు ఉప్పెనవల్ల కలిగిన నష్టపు వివరాల లెఫ్టినెంట్ జనరల్ అజంఖాన్ అధికారికంగా వివరించారు. ఈ ప్రకృతి వైపరీత్యంలో నాల్గు వేల మంది దుర్మరణం పాలయినారు ఐదు వేల ఇండ్లు ధ్వంసమైనవి.

నష్టం సంభవించిన ప్రదేశాలందు ఇంకా ఖచ్చితమైన వివరాలు సేకరించవలసివున్నవి. ఐదువేల యిండ్లు కూలిపోయాయని 15 వేల ఇండ్లకు బాగానే నష్టం కల్గిందని 20 వేల ఇండ్లకు ఒక మాదిరి నష్టం కల్గినదని ప్రస్తుత అంచనా.

డక్కానుండి లాహోర్ కురాగానే అక్కడ విమానాశ్రయంలో అజమ్ ఖాన్‌ను పత్రికా ప్రతినిధులు కలుసుకున్నారు. లెఫ్టినెంట్ జనరల్ అజమ్ ఖాన్ నష్టపు వివరాల వెల్లడిస్తూ నవఖాలీ జిల్లాలో కోస్తాలోగల ఆరు వందల దీవులు వీని వైశాల్యం 15వేల చదరపు మైళ్ళు కలదు. ఈ తుఫాను ఉప్పెనవల్ల నష్టపడినవని తెలిపారు. పది అడుగుల యెత్తున ఉప్పెనముంచుకొనివచ్చి 45 నిముషాలలోపు యీ దీవులలో జీవితాన్ని కల్గించినది. బాధిత ప్రజలకు సత్వర సహాయానికి తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం తగు చర్యలతీసుకుంటున్నది. తగురవాణా సౌకర్యాలు కొరతగా వున్నాయి. ఆహారం, వైద్యం, వస్త్ర సౌకర్యాలు కల్పించబడుతున్నవి. ప్రజలకుఇండ్లు నిర్మించుకొనడానికి కలప తదితర సామగ్రి ఇవ్వబడుతున్నది.

కొత్త వివరాలుగల ఎవరెస్టు ప్రాంత పటం

రాయల్ భౌగోళిక సంఘంచే నేపాల్ రాజదంపతులకు బహూకరణ

లండన్, అక్టోబర్ 23

ఈనెల 31న రాయల్ భౌగోళిక సంఘాన్ని నేపాల్ రాజదంపతులు సందర్శించినప్పుడు ఎవరెస్టు పర్వతమునకు సంబంధించి ఎక్కువ వివరాలు గల పటము వారికి బహూకరింపబడగలదు. ఎనిమిది రంగులలోగల ఈ పటం 18 వందల చదరపు మైళ్ళ హిమాలయప్రాంతాన్ని చూపుతుంది. ఒకటిన్నర మైలుకు ఒక అంగుళం స్కేలుచొప్పున ఇది సిద్ధంచేయబడినది.

రైల్వే గుమాస్తా ఆత్మహత్య

వారణాసి, అక్టోబర్ 23

మొగల్‌సరాయి జంక్షన్‌లో పని చేసే రైల్వే క్లర్కు గత రాత్రి ఒక గూడ్సుబండి క్రిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. తను నిరాశానిస్పృహలకు లోనై ఆత్మహత్యకు దిగినట్టు ఈతను వ్రాసిపెట్టుకున్న ఉత్తరంవల్ల స్పష్టమైనది. ఈ గుమాస్తా పేరు. ఎస్. కె. ఛటర్జీ. ఈతను ఇక్కడినుండి తబాదిలా చేయబడినాడని. అది అయిష్టంగా ఉండి ఈ ప్రయత్నానికి దిగాడని తెలుస్తున్నది.

జపాన్ యువజన ప్రతినిధి వర్గం

కొత్తఢిల్లీ, అక్టోబర్ 23

భారతదేశంలో మూడు వారాల సుహృద్భావ పర్యటనలో ఉన్న 7గురు సభ్యుల జపాన్ యువజన ప్రతినిధి వర్గం ఇక్కడికి వచ్చినది ఈ ప్రతినిధి వర్గంలో ముగ్గురు మహిళలు కలరు. భారతదేశంలో యువజన ఉద్యమాన్ని ఇక్కడి రాజకీయ ఆర్థిక ప్రగతిని వీరు పరిశీలిస్తారు.

హక్కులకన్నా బాధ్యతలు ప్రధానం

అలహాబాదులో రాష్ట్రపతి ప్రసంగం

అలహాబాద్, అక్టో 23

ప్రాథమిక హక్కులకన్నా బాధ్యతలగూర్చి ఎక్కువ శ్రద్ధ వహించాలని రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ ఇక్కడ తెలిపారు.

అలహాబాద్ హైకోర్టు న్యాయవాద సంఘ సమావేశంలో తాము గౌరవ సభ్యునిగా చేర్చుకొనబడిన సందర్భంలో ప్రసంగిస్తూ హక్కులను గూర్చి పట్టుబట్టడమే అన్ని వివాదాలకు కారణమవుతున్నదని ఇరివ్యక్తుల విషయంలోనేకాదు జాతుల విషయంలోను యథార్థమేనని అన్నారు. ఇతరులకు యిచ్చే దానికన్నా తనకు రావలసిన దానివిషయమై యెక్కువ పట్టుబట్టడం అన్ని అనర్థాలకు కీలకముగా పరిణమిస్తున్నదని వివరించారు రాష్ట్రపతి.

ఐక్యరాజ్య సమితిపై ఆశ

ప్రపంచ ప్రజలకు పెరుగుతున్నదని టిటో

బెల్‌గ్రేడ్, అక్టోబర్ 23

సమితి దినోత్సవ సందర్భంగా యుగోస్లావ్ అధ్యక్షులు చేసిన ప్రకటనలో సమితి ద్వారా నిర్మాణాత్మకమైన అంతర్జాతీయ సహకారం శాంతి లభ్యం కాగలదన్న ఆశ ప్రపంచ మానవాళికి రోజు రోజుకూ పెరుగుతున్నదన్నారు.

లఘు పరిశ్రమల అభివృద్ధికి ఉద్యమం

శ్రీ అనంతశయనం అయ్యంగార్‌చే చిత్తూరులో నేడే ప్రారంభం

హైదరాబాద్, అక్టో 23

ప్రభుత్వం ఆరంభించిన లఘు పరిశ్రమల అభివృద్ధికై పట్టుదలతో ఉద్యమము సాగించినట్లయితే ఫలితం మెరుగవుతుంది. ఈ ఉద్యమం వరంగల్, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలలో చురుకుగా సాగుచున్నది. చిత్తూరు జిల్లాలో లోకసభ స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ రేపు ఈఉద్యమాన్ని ఆరంభిస్తారు.

ఈ ఉద్యమ కాలంలో సంచార వ్యాన్లలో అమర్చబడిన యంత్రముల సహాయంతో వడ్రంగము, కమ్మరము, పాదరక్షల ఉత్పత్తి మొదలగు వాటిలో అధునాతన ఉత్పత్తి పద్ధతులను హైదరాబాద్ చిన్నతరగతి పరిశ్రమల సేవాసంస్థ సాంకేతిక నిపుణులు జిల్లాల యందలి వివిధ ప్రాంతాలందు ప్రదర్శిస్తారు- అవసరమైనపుడు యంత్రములను నడుపుటకు వృత్తి కళాకారులకు కావలసిన సలహాలను, యివ్వడున్న సంస్థలు ఉత్పత్తిని వృద్ధి చేసికొనుటకై అవసరమగు సాంకేతిక సలహాలను యీ సాంకేతిక నిపుణులిస్తారు-

యంత్రములను కిరాయి- కొనుగోలు పద్ధతిపై యిచ్చుటకును, జిల్లాలందు ఉత్పత్తి చేయబడిన వస్తువులను అమ్మించుటకును జాతీయ కుటీర పరిశ్రమల సంస్థ యేర్పాటు చేస్తుంది. కిరాయి- కొనుగోలు పద్ధతిపై యంత్రములను పొందుటకు కావలసిన ఫారంలు జిల్లాలందు వ్యాన్సులవెంట వర్యటించు సాంకేతిక నిపుణుల దగ్గర నుండియే పొందవచ్చును. ఆర్జులైన ఉత్పత్తిదారులకు కావలసిన ముడి పదార్థాలు, ఆర్థిక సహాయం చిత్తూరు నందలి వాణిజ్య-పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చేయగలరు. ఆయా ప్రాంతములందలి ప్రజా సహకారంవల్ల యీ ఉద్యమం మిక్కిలి విజయవంతం కాగలదని ఆశించబడుచున్నది.

వ్యవసాయ పరికరాలు, వాహన భాగములు, గృహ ఉపయోగ పరికరాలు ఉక్కు పెట్టెలు, నేత పరికరాలు, తాళములు, ప్లాస్టిక్ వస్తువులు, ఫలములను భద్రపరచు సాధనములు, బట్టల సబ్బులు, ఫేస్ పౌడర్, పండ్ల పొడి, పలకలు మొదలైన వాటిని అభివృద్ధి చేయుటకు చిత్తూరు జిల్లా యందు అధిక అవకాశమున్నది.

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధివర్గం

ప్రధాని నెహ్రూ, హోంమంత్రి పంత్ వద్దకు రాయబారం

కొత్తఢిల్లీ, అక్టోబరు 23

హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు డాక్టర్ వై. ఎస్. పార్మార్ నాయకత్వాన కాంగ్రెసు వాదులప్రతినిధివర్గంఒకటి నేడుప్రధాని నెహ్రూ, హోం మంత్రి పండిత్ పంత్‌ను కలసి ఈ కేంద్ర పరిపాలిత ప్రాంతంలో సంపూర్ణ ప్రజాస్వామిక వ్యవస్థను ఏర్పరచాలని కోరారు.

దీపావళి ప్రమాదాలు

అహ్మదాబాదులో ఇరువురి మృతి

అహ్మదాబాద్, అక్టోబర్ 23

దీపావళి సందర్భంగా అహ్మదాబాద్ పోలీస్ 43 బూరదము మరియు 12 మద్య నిషేధ కేసులను పట్టుకున్నారు. పేలుడు పదార్థాల చట్టం క్రింద 67 కేసులు రిజిస్టరు చేయబడినవి. రోడ్డు ప్రమాదాలలో దీపావళి పండుగనాడు ఇద్దరు చనిపోయారు. బాణసంచాలవల్ల 12 స్వల్పమైన అగ్ని ప్రమాదాలు జరిగాయి.

గుమాస్తాలకు కనీస వేతనాలు

నిర్ణాయక సంఘం ఏర్పాటుకు అభ్యర్థింప నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 23

గుమాస్తాల కనీస వేతన నిర్ణయానికి ఒక కమిటీని ఏర్పరచాలని కోరుటకై రాష్ట్రకార్మికమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డివద్దకు ఒక రాయబారవర్గాన్ని తీసుకొనివెళ్ళ హైదరాబాద్ గుమాస్తా సంఘ కార్యవర్గం నిర్ణయించినది.

రవీంద్రనాథ టాగూర్ శతాబ్ద్యుత్సవనిధి

నిజాం ధర్మనిధిచే రు. 5 లక్షల విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 23

రవీంద్రనాథ టాగూర్ శతాబ్ద్యుత్సవ కేంద్ర నిధికి నిజాం ధర్మనిధి వారు రు. 5 లక్షల విరాళాన్ని ఇచ్చారు- కేంద్ర రెవెన్యూ పౌర వ్యయ మంత్రి డాక్టర్ బి. గోపాల రెడ్డి ఈ నిధికి రు. వెయ్యి విరాళమిచ్చారు. చిత్తూరు రామవిలాస సభ రు. 116 ఇచ్చినది.

పంజాబీసూబా కోర్కె

మతపాక్షికమైనది కాదని శిరోమణి అకాలీదళ నాయకుని ప్రకటన

అమృతసర్, అక్టోబర్ 23

ప్రధాని నెహ్రూ అన్నట్టు పంజాబీ సూబా కోర్కె మతపాక్షికమైనది కాదని శిరోమణి అకాలీదళ్ కార్యదర్శి సర్దార్ హరిచరణ్ సింగ్ హుంజైరా ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్ర మహారాష్ట్ర గుజరాత్ రాష్ట్రాలు ఏ భాషా ప్రాతిపదికపై ఏర్పడినవో అట్టి ప్రాతిపదికపైనే సిక్కులు పంజాబీసూబాను కోరుతున్నారని స్వరంత్రంభారతంలో సిక్కులను మిగతా పౌరులతో సమాన స్థాయిలో చూడకపోవడం విచారకరమని ఈతను అభిప్రాయపడినారు.

అంబర్‌పేటలో పాకిస్థానీ పతాకం

హైదరాబాద్, అక్టోబర్ 23

అంబర్‌పేటలోని గాంధీ విగ్రహంపై పాకిస్తానీ పతాకాన్ని తొలిన ఒక పతాకం ఎగురవేయబడినది. ఈ సమాచారం అందగానే పోలీసులు అక్కడికివెళ్లి ఆ పతాకాన్ని తొలగించివేశారు.

దేశరక్షణలో ఎన్.సి.సి.ల బాధ్యత

కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వివరణ

గుంటూరు, అక్టో 23

కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడిక్కడ ఎన్. సి. సి. కేడెట్ల పెరేడ్ సందర్భంగా ప్రసంగిస్తూ ఎన్. సి. సి. వంటి సంస్థలు భారత దేశ భవిష్యత్ రక్షణకు, సమైక్యతకు అత్యవసరమన్నారు.

ఆర్థికంగా కొన్ని పరిమితులున్నా ఎన్. సి. సి. సత్వర పురోభివృద్ధిని సాధించినది ఈ పరిమితులు ఎక్కువ కాలం కొనసాగవనీ, ఎన్. సి. సి. బలం బాగా పెంపొందగలదనీ ఆయన ఆశించారు.

అఖిల భారత పోటీలో ద్వితీయ స్థానాన్ని పొందిన ఆంధ్ర ఎన్. సి. సి.ని ఆయన అభినందించారు. 8 లక్షల మంది విద్యార్థులున్న ఆంధ్రలో 35,000 మంది కేడెట్లున్నారు. మొత్తం దేశంలోని కేడెట్ల సంఖ్య 8,25,000.

ఉత్తర సరిహద్దులలో మన సైన్యం చాల బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నదని ఆయనన్నారు. ఎన్. సి. సి ద్వారా సాధించిన యువకుల క్రమశిక్షణ వలన చాల ప్రయోజనాలున్నవన్నారు,

అంతకుముందు మేజర్ వర్మ శ్రీ రఘురామయ్యకు స్వాగతమిచ్చారు.

ప్రతిగ్రామములోను మంచినీటి వసతికి బావులు, చెరువులు ఏర్పాటు చేయాలనియు శిక్షణములు చేయబడెను.

వివిధ అఖిలభారత కేడర్‌లు

దేశ సంఘటితత్వానికి ఆవశ్యకమని ఉపరాష్ట్రపతి

మౌంట్ ఆబూ, అక్టోబర్ 23

దేశపు వివిధ భాగాలమధ్య ఐక్యత సాధనకై ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ ఇండియన్ పోలీసు సర్వీస్ లాంటి అఖిలభారత కేడర్‌ల ఎక్కువగా ఏర్పరచడం వాంఛనీయమని ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడ అభిప్రాయపడినారు.

ఇండియన్ పోలీస్ సర్వీస్ యొక్క శిక్షణ పొందుతున్న ఆఫీసర్లను ద్దేశించి ప్రసంగిస్తూ ఉపాధ్యక్షులు దేశ సమైక్యతకు కృషిచేయాలని ఉత్సాహంతో పట్టుదలతో ప్రజాసేవ చేయాలని వీరు కోరారు. క్రమశిక్షణ బాధ్యతాయుత ప్రవర్తన లేనిది ఏ దేశం బాగుపడజాలదని శాంతి భద్రతల పరిపోషణ క్రమశిక్షణ సాంస్కృతిక శాస్త్రీయ కార్యక్రమాలకన్నా తక్కువ ప్రధానమైనది కాదని డా॥ రాధాకృష్ణన్ పేర్కొన్నారు.

బాగా పరిశీలించి గైకొన్న నిర్ణయాలు

మార్పుడం చాల చిక్కులకు దారి తీస్తుంది

(నిన్నటి సంచిక తరువాయి)

(ఎ) గోదావరి ఉత్తర కాలువ ప్రాజెక్టు:

పూర్వ హైదరాబాదు ప్రభుత్వం యీ ప్రాజెక్టుకయి 53 టి. ఎం. సి.ని కేటాయించింది. గోదావరి ఉత్తర కాలువ ప్రాజెక్టుఅంటూ ఏమీ పని జరుగలేదు, ఉన్నది ఒక్కటే కడెం ప్రాజెక్టు, కడెంనది ప్రవాహం 18 టి. ఎం. సి. కాబట్టి గోదావరి ఉత్తర కాలువ ప్రాజెక్టు వాడకం అంతకు మించే వీలులేదని మహారాష్ట్ర ప్రభుత్వం వాదిస్తున్నది. అసలు విషయం ఏమిటంటే. 1951కి ముందే ఎప్పుడో హైదరాబాద్ ప్రభుత్వం గోదావరి ఉత్తరకాలువ ప్రాజెక్టును మంజూరు చేసింది. ఇప్పుడు పోచంపాడుగా వ్యవహరింపబడుతున్న కృష్ణాపురం వద్ద యీ ప్రాజెక్టు ప్రారంభ దశ ఉంది. ఆ కాలువ కడెం రిజర్వాయర్ లో ప్రవేశించి మంచిర్యాల దాటి ప్రవహిస్తూంది. అసలు డిజైనింగులో కడెం రిజర్వాయర్ కాకతాళీయమైనది. గోదావరి ఉత్తర కాలువ ప్రాజెక్టు ప్రథమదశ ప్రయోజనాలను పొందే నిమిత్తం ముందుగా కడెం డాం- కాలువని సాగించ బడింది. ఈ పథకం కేటాయింపు 53 టి. ఎం. సి. కాబట్టి అందుకు అనుగుణ మయిన వాడకం కోసం అంత ప్రవాహానికి వీలుగా కాలువ కడెం రిజర్వాయర్ నుండి త్రవ్వబడింది.

(బి) డెల్టా ఇరిగేషను.

సరాసరి వాడకం 246 టి. ఎం. సి కాబట్టి గోదావరి డెల్టాలో 8 వందలు టి. ఎం. సి- నీరు సేద్యానికి వాడుకోవడంపట్ల మహారాష్ట్ర ప్రభుత్వం ఆక్షేపణ తెలిపింది. నిజమా లోచిస్తే గోదావరిడెల్టాలో నీటి అవసరాలు ప్రతిపాదాది వివిధకారణాలవల్లమారుతుంటాయి. ముఖ్యముగా వర్షపాతం వల్ల అనేకసంవత్సరాలలో గోదావరి కాలువలనుండి వాడకం 316 టి. ఎం. సి. ఉంది.

(సి) విజయవాడవద్ద ప్రస్తుత వాడకం.

1951 సమావేశంలో మునుపు విజయవాడ వద్ద వాడకాన్ని గూర్చి మద్రాసు ప్రభుత్వం చూపిన లెక్కలు తప్పుగా ఉన్నాయని కూడా మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొన్నది. సంయుక్త నందికొండ నివేదికలో వాడకంలెక్క 200టి.ఎం.సి. ఉందనీ కాని 162 టి.ఎం.సియే వాడుకలో ఉన్నందున పెచ్చుగాఉన్న 38 టి.ఎం.సి. తప్పుడు లెక్కఅనీ ఆ వాదనలోని అంశం. 1962 టి. ఎం. సి. లెక్క 1929-30లో అవసరాన్ని తెలుపుతూ 1954 నాగార్జునసాగర్ ప్రాజెక్టు నివేదికలో తెలుపబడిన లెక్క గోదావరి డెల్టా లో వలెనే యిక్కడ కూడా అవసర నీటి పరిమాణం మారుతుంటుంది. 1946-47లో కృష్ణకాలువల నీటి వాడకం 196 టి.ఎం.సి మామూలుగా వడవలప్రయోజనానికి ఉద్దేశించిన వంటేళ్ళనాటి కొమ్మమూరు కాల్వ కూడా ఇరిగేషన్‌కు వినియోగ పడుతూ యేడాదినిండా నీరుప్రవహించాల్సిన అవసరంఉంది. మరి ఈ కాలువ నిర్వహణకు అవసరమైన నీటినికూడా లెక్కకుతీసుకోవాలి.

(డి) చర్విత చర్వణం.

నీటి డిమాండ్ల విషయంలో పాతవే మళ్లీమళ్లీ పేర్కొంటూ లెక్కలుపెంచబడ్డాయన్న మైసూర్ ఆరోపణను గూర్చికొంతఆలోచిద్దాంతఆరోపణపై విచారణ జరిపించను కృష్ణా, గోదావరి నదులపై ప్రాజెక్టులన్నీ ఒక్కసారి పరిశీలింపబడి తయారయినవి కావు పులిచింతల ప్రాజెక్టు 1908లో, రామపాదసాగరం 1948లో కృష్ణా-పెన్నా ప్రాజెక్టు 1951లో తయారయ్యాయి. అనేక కారణాలవల్ల-పడవడ చెప్పనక్కరలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులు మంజూరు కావడములేదు. "కావేరీ- మెట్టూరు ప్రాజెక్టును తేల్చిన రోజులలోనే కల్నల్ ఎల్లిస్ పులిచింతల ప్రాజెక్టు తయారు చేశారు. అందువల్ల తర్వాత తయారయిన ప్రాజెక్టులలో వెనుకటి మంజూరుకాని ప్రాజెక్టులక్రింద చేర్చిన ప్రాంతాల్ని కూడా మళ్లీ చేర్చాల్సి వచ్చింది. నిజమాలోచిస్తే ఇదే నిర్దుష్టమయిన ప్లానింగు కాగలదు. అలా పులిచింతలప్రాజెక్టుక్రింది కొన్ని ప్రాంతాలకు రామపాదసాగర్ ద్వారా లాభం కల్పించే ప్రయత్నం జరిగింది. కాగా గుంటూరు జిల్లాలో పులిచింతలక్రింద ఉండాల్సిన 4 2 లక్షల ఎకరాల భూమి రామపాదసాగర్ క్రింద చేర్పడానికి ప్రయత్నించ బడింది. అలాగే కృష్ణా డెల్టాలో 6.5 లక్షల ఎకరాల దాన్వాయంటభూమి కూడా ఈ రామపాదసాగర్ క్రిందకేలెక్కించారు-రామపాదసాగర్ ప్రాజెక్టు కు మంజూరిలభించేయోగం లేదనుకొన్న పిమ్మట, ఆ తర్వాత తయారయిన కృష్ణా-పెన్నా ప్రాజెక్టుక్రిందికి కృష్ణా జిల్లా రెండోపంట భూములు 4 లక్షల ఎకరాలు చేర్చారు. వీటిని చర్విత చర్వణాలంటే ఎట్లా? కృష్ణా డెల్టా క్రింద సాగుకావలసింది. 14 లక్షల ఎకరాలుంటే ఇప్పుడు 13 లక్షల ఎకరాలే సాగవుతున్న విషయం గమనించాలి. వీలయినంత అధిక వైశాల్యం లో పైర్లు పెంచేందుకు ప్రస్తుత పాక రామపాదసాగర్ ప్రాజెక్టు ఆసాధ్యమని ఎవ్వరూ అనలేదు. కోటి రూపాయలు వెచ్చించి అన్నివిధాలా ఆలోచించి నిర్దుష్టంగానే అది తయారుచేయబడింది. ఈ ప్రాజెక్టు తయ్యారీ విధానాలు తర్వాత ఎన్నో ప్రాజెక్టులకు మార్గదర్శకాలయ్యాయి, డా॥ కె. ఎల్. రావేజ్, డా॥ కె. తెర్జఘీ, వార్పర్ (అప్పుడు భూమి పునరుద్ధరణ బోర్డు చీఫ్ ఇంజనీర్), అశ్వన్ డాంనిర్మాణానికి మూలకందమయిన సర్ మార్డోక్ మార్డోనాల్డులు రామపాదసాగర్ ప్రాజెక్టును తయారుచేసిన నిపుణులు. 1951 అంతర్ రాష్ట్ర సమావేశం అంటూ అసలులేనేలేని కాలంలో 1946-48లో అది తయారయింది. అప్పటికి క్లెయిములు ప్రతిపాదించాలన్న అభిప్రాయాలు తలెత్తలేదు కాబట్టి అతిశయపూర్వకమయినక్లెయిములతో అది తయారయిందనడానికి వీల్లేదు. ఈ ప్రాజెక్టు చేపట్టబడక పోవడం మన దురదృష్ట మనక తప్పదు ఈ రామపాదసాగరమే నిర్మాణమై ఉంటే బియ్యం దిగుమతుల కోసం కోట్లాది విదేశీద్రవ్యం మనం వదులు కోవలసి వచ్చేదికాదు.

రామపాదసాగర్ ప్రాజెక్టుఅసాధ్యమని మహారాష్ట్ర ప్రభుత్వం భావించినట్లే కృష్ణా-పెన్నాప్రాజెక్టు ఆసాధ్యమని మైసూరు భావిస్తున్నది. ఇదో దురదృష్టకర దృక్పథం. గొప్ప పథకాలకు చావులేదు. వాటికిరూపం ఏర్పడేందుకు కొంతకాలం పట్టవచ్చు. ప్రఖ్యాతిచెందిన బోల్డర్ డాం పథకం తయారయిన 40 సంవత్సరాలకు నిర్మాణమైంది. పథకాలపేర్లు కోరవచ్చు. డాంకట్టేప్రదేశాలు, డిజైన్‌లు కూడా మారవచ్చు. కాని వాటివల్ల లాభంపొందే ప్రదేశము జనాభా మాత్రం మాయంకావడం ఉండదు. తక్కువఖర్చుతో సేద్యం చేయదగిన ప్రాంతాలన్నింటా పూర్తిగా ఫలసాయాన్ని రాబట్టేందుకు సారవంతమయిన భూములన్నింటినీ సేద్యం చేయడమే మనలక్ష్యంకావాలి. కృష్ణా గోదావరినదులపైతేల్చే ప్రాజెక్టుల క్రిందికిచేర్చే భూములన్నీ ఈలక్ష్యాన్ని అనుసరించినవే.

వినియోగ పడగా మిగిలినది తుంగభద్రత డాంవద్ద 256 టి.ఎం సి ఉంటుందని అంచనా వేయబడింది ఇందులో 26 టి.ఎం సి. కృష్ణాకు. 16 టి ఎం సి. కె.సి. కాలువకు, రాజోలిబండకు, 12 టి ఎం సి. మొగల్ కాలువకు కేటాయించాలి. మిగిలిన 202 టి ఎం.సి. నీరు తుంగభద్ర కాల్వలద్వారా వినియోగించాలి. అందువలన మైసూరు అదనముగా కోరే 33 టి.ఎం.సి. నీటిని యివ్వడం అనేదిఏవిధంగానూ సాధ్యం కాదు. ఇదా పీడిత రాయలసీమ ప్రాంత ప్రయోజనాలకే మద్రాసు ప్రభుత్వము అప్పటి హైద్రాబాద్ ప్రభుత్వంతో కలసి తుంగభద్రా ప్రాజక్టును ప్రారంభించినది. తుంగభద్ర ఎగువ కాల్వ (ఆంధ్రప్రదేశ్) నీటిని కూడా తగ్గించాలనీ. రాయలసీమను పూర్తిగా విస్మరించాలనీ మైసూరు కోరుతుందా? మైసూరు, తుంగభద్రా నీటికి యింకా ఎక్కువఆశలు పెట్టుకోరాదు.

కృష్ణానదీ జలాలు

కృష్ణానదీ జలాల విషయమై తమకు ఎక్కువ వాటా వచ్చేటట్లు 1951 ఒప్పందాన్ని పూర్తిగా మార్చివేయాలని మైసూరు, మహారాష్ట్రలు కోరుతున్నవి.

మహారాష్ట్ర, మైసూరు, ఆంధ్రప్రదేశ్ లో వరసగా 1951 లో 285,407,1248 టి. ఎం. సి. నీటిని డిమాండు చేయగా 1951 ఒప్పందం ప్రకారం 150,289,617 టి. ఎం. సి నీరు కేటాయించ బడింది. ప్రస్తుతం మహారాష్ట్ర 588 (అంటే అదనముగా 388), మైసూరు 415 (అదనముగా 182) టి సి.ఎం. నీటిని కోరుతున్నవి.

అందులో పాత మైసూరుకు 8, పాత హైద్రాబాద్‌కు 71, పాత బొంబాయికి 53, హైద్రాబాద్, బొంబాయిలలోని మైనర్ పథకాలకు మరో 50 టి. ఎం. సి. నీరు కావాలని మైసూరు కోరుతున్నది. అందులో పాత మైసూరు ప్రాంతానికి అదనముగా నీరు కేటాయించడం అసలు సాధ్యపడనే పడదు- లోగడ కేటాయింపులో కోతకు పాత హైద్రాబాద్, పాత బొంబాయి రాష్ట్రాలు ఆమోదించినవి. అలాంటప్పుడు 1951 ఒప్పందం వివిధ ప్రాంతాల అవసరాల్ని పరిగణించలేదనే మైసూరు వాదంలో అర్థంలేదు.

ఆధార పడతగిన దానికి మించి నీరు 1745 టి.ఎం.సి. నుండి 580 టి. ఎం. సి. ని అదనముగా కేటాయించాలని మైసూరు కోరుతున్నది.

మహారాష్ట్ర ప్రస్తుతం వినియోగించుకుంటున్నదానితో (196 టి. ఎం. సి) కలిపి 674 టి.ఎం సి. నీటిని కోరుతున్నది. అంటే భవిష్యత్ ప్రాజక్టులకై వారు588 టి.ఎం.సి.నీటినికోరుతున్నారు. 1951సమావేశంలోప్రస్తుత మహారాష్ట్ర ప్రాజక్టులకై 295 టి. ఎం.సి. నీటినే అడిగారు. అంటే 1960 లో అడిగింది 1951 లో అడిగిన దానికంటే సుమారు రెట్టింపన్న మాట! 1951 సమావేశంలో మంత్రులు, చీఫ్ ఇంజనీర్ ప్రభుత్వ కార్యదర్శితోకూడిన శక్తిమంతమైన బృందం మహారాష్ట్రకు ప్రాతినిధ్యం వహించినది. కేంద్రమంత్రి కూడ మహారాష్ట్రుడే. సమావేశంలో ఆయన బొంబాయి (మహారాష్ట్ర) తరపున గట్టిగా జోక్యం చేసుకొన్నారు. అప్పటిమంత్రి శ్రీ గాడ్గిల్ బొంబాయిలోని పూనా షోలాపూర్, బిజాపూర్ మున్నగు జిల్లాలు వెనుకబడిఉన్నవని చెప్పారు. ఆ ప్రాంతాలకు తగినంతనీరు అవసరమన్నారు. శ్రీ గాడ్గిల్ రెండవరోజున కూడా సమావేశంలోపాల్గొనిముందు రోజు నిర్ణయాలు సరికావనీ. ఆప్రాంతములకుమరింతనీరుకావాలనీఅన్నారు. కొంత చర్చానంతరం కృష్ణానది నీటి విభజనపై సమావేశంమార్పుకుఅంగీకరించింది. బొంబాయి వాటా 4శాతం హెచ్చించబడింది. అందులో 2 శాతం హైద్రాబాద్, 2 శాతం మద్రాసువదులు కొన్నవి.

ఇంత సుదీర్ఘ చర్చలు, సర్దుబాట్లు, ఒప్పందాల అనంతరం మహారాష్ట్ర ప్రభుత్వం అప్పటికోతల్ని ఉపసంహరించాలనడం విచిత్రంగా ఉంది. అంటేగాక మహారాష్ట్ర ప్రభుత్వం మరో 270 టి.ఎం.సి. అదనపునీటికై మరో కొన్ని ప్రాజెక్టులజాబితాను పేర్కొంటున్నది.

ఆవిధంగా మహారాష్ట్ర కోర్కెలు- మహారాష్ట్ర, మైసూరు సరిహద్దువద్ద అంచనా వేయబడిన నీరు 400 టి.ఎం.సి. కు తక్కువేఅయినా — ఆశాశాశ్వంటి 874 టి.ఎం సి కి పోయినవి. ఈ అంశం ప్రత్యేకంగా గమనించతగినది.

నాకు ఆంధ్రప్రదేశ్ విషయం ఎక్కువుంటే 1951సమావేశంలో పేర్కొన్న హాటికంటే రాష్ట్రావసరాలు ఎక్కువయినవి. అయినా ఆ ఒప్పందాన్ని గౌరవించాలనే సూత్రముపై 1951 ఒప్పందం మేరకేనా ప్రాజెక్టుల్ని పరిమితం చేయాలను కొంటున్నాను.

గోదావరి జలాల పంపిణీ

1951 లో కృష్ణానది నీటి వలె గోదావరి జలాల కేటాయింపు కూడా జరిగింది. అయినా గోదావరి జలాల విషయమై పునః పరిశీలన జరగాలని మహారాష్ట్ర, మైసూరులు కోరుతున్నవి. ప్రాంతాలమార్పిడివలన కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ కొన్ని సర్దుబాట్లను సూచించింది.

మహారాష్ట్ర, మైసూరు, మధ్యప్రదేశ్‌లకు 1951 ఒప్పందం ప్రకారము వరుసగా 80.5, 22, 13.5, 498.5 టి.ఎం.సి. నీరు నిర్ణయింపబడినవి 1951 లో మహారాష్ట్ర 412.8, మధ్యప్రదేశ్ 212 2, ఆంధ్రప్రదేశ్ 1417 టి.ఎం.సి. నీరు కోరినవి. ప్రస్తుతము మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లు వరుసగా 1279.5, 20, 224, 393 టి.ఎం.సి. నీటిని కోరుతున్నవి. ఈవిషయంలో కూడ ఆంధ్రప్రదేశ్ 1951 ఒప్పందానికి కట్టుబడి ఉన్నది. అదనముగా నీటిని కోరడం లేదు.

గోదావరి జలాల విషయమై సమన్వయ తిరుగతోడాలని చేసేవాదం యించుమించు కృష్ణానది విషయంలో వాదంవలె ఉన్నది.

1951 సమావేశంలో వివిధ రాష్ట్రాలలోని నిర్దిష్ట ప్రాజక్టులపై ఆధారపడి నీటి పంపిణీ జరిగింది- అన్ని ప్రాజక్టుల అవసరాల్ని తీర్చగలిగినంత నీరుండటంవలన 5 శాతం కోత మాత్రమే అమలుజరిగింది-

ఒరిస్సా అవసరాల్ని తీర్చగలం

ఒరిస్సాకు గోదావరి ప్రవాహంతో చాల తక్కువ సంబంధమే ఉంది- 1951 ఒప్పందం నాటికి ఒరిస్సా అవసరాలు స్పష్టీకరించ బడలేదు- పరిస్థితుల్ని ప్రశాంత పర్చడానికై ఆంధ్రప్రదేశ్ వాటానుండి ఒరిస్సా అవసరాల్ని తీర్చడానికి తగు నీటిని కేటాయించడానికి సిద్ధంగా ఉన్నాం-

ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర రాష్ట్రీయ సమావేశంలో గోదావరి జలాల వినియోగంపై మహారాష్ట్రి యింతవరకూ ఎట్టి ప్రణాళికనూ రూపొందించలేదని చెప్పబడింది- అలాంటప్పుడు కేటాయింపుల్ని పునః పరిశీలించే అవసరం ఎక్కడిది?

గోదావరి జలాల తరలింపు

మహారాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రక్కన నీటి పంపిణీకి విస్తృత పథకాల్ని తయారు చేయలేదంటూనే మరో ప్రక్కన గోదావరి నీటిని కృష్ణలోనికి తరలించాలంటున్నది- 1958 లో యీ విషయమై నియమించబడిన సాంకేతిక కమిటీకూడ 180 టి-ఎం-సి- నీటి కంటె ఎక్కువ గోదావరినుండి తరలించరాదనే ముగింపునకు వచ్చింది. దానిని 110 టి-ఎం-సి-కి తగ్గించాలనికూడ అన్నది- ఈ మాత్రం నీటి తరలింపుకై పథకం వేయడం దుబారా కాగలదు-

గోదావరి నీటితో కృష్ణా డెల్టాను విలీనం చేయడంవలన క్లిష్ట సమయాలలో కృష్ణానదిలో కంటె గోదావరిలో నీరు తక్కువై చిక్కులకు దారితీయవచ్చునని వారు పేర్కొన్నారు-

ఆ సాంకేతిక కమిటీ శాస్త్రీయ దృక్పథానికి విరుద్ధంగా మహారాష్ట్ర ప్రభుత్వం యిందుకై ఒక పథకాన్ని వేసి కృష్ణానదికి 400 టి- ఎం- సి- నీటిని మళ్ళించాలని ప్రతిపాదిస్తున్నది- ఈ పథకం సాధ్యంకాదు- సాంకేతికంగా అవాంఛనీయం- దుబారాతో కూడినది-

---

బాపూజీ సేవా సంఘము

(స్వ- వి-)

గుంటూరు అక్టో 23

బాపూజీ కమిటి మిడిల్ స్కూలు పాలకవర్గ సభ్యులు, శ్రీ తమ్మారంగారెడ్డి అధ్యక్షతన సమావేశమై పాలకవర్గమునకువదానూయులు,ప్రముఖ పౌరాకు వర్తకులు అయిన శ్రీ కర్పూరపు వెంకటనారాయణ అధ్యక్షులుగా శ్రీ పుప్పాడ మృత్యుంజయరావు ఉపాధ్యక్షులుగా ఎన్నికయినారు.

పాలక వర్గ సభ్యులయిన శ్రీ యుతులు మద్దిసుదర్శనం, కొత్తూరి రామయ్య పేకుగాలిబు ఎం.ఎల్.సి దంటుకోదండరామయ్యవి.సాంబయ్య వి.వెంకటసుబ్బయ్యపి.వి,ప్రసాదరావు ఆంధ్రభూమి డక్కన్ క్రానికల్ పత్రికల వి. లేఖరులు సమావేశానికి విచ్చేశారు,

ఐక్యరాజ్యసమితినుండి తిరిగి వచ్చిన కృశ్చేవ్‌కు మాస్కోలో స్వాగత మిస్తున్న దృశ్యం.

పిల్లల తీరులో వ్యవహరించే అగ్రనాయకులు

తన యిటీవలి సమితి పర్యటనానుభవాలపై పిల్లల సభలో నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, అక్టో 23

ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఐక్యరాజ్య సమితి దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేయబడిన పిల్లల సమావేశంలో ప్రసంగిస్తూయిటీవలి తన సమితి పర్యటన విశేషాల్ని చెప్పారు.

జనరల్ అసెంబ్లీ 15వ సమావేశంలో ప్రపంచ అగ్రరాజ్యాధినేతలంతా సమావేశమైకూడ పిల్లల తీరులో వ్యవహరించి తమ వివాదాల్ని పరిష్కరించుకోలేక పోయినారని నెహ్రూ అన్నారు.

"12 రోజుల క్రితం నేను ఐక్యరాజ్య సమితిలో ఉన్నాను. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలనుండి ప్రముఖ వ్యక్తులు అక్కడికి వచ్చారు. కాని అందులో కొందరు ఒకరితో ఒకరు దూషణలకు దిగారు. అది మంచిది కాదు."

మీరు యిలాంటి పెద్దల పద్ధతుల్ని అనుసరించవద్దు. ఇప్పటినుండి ప్రేమ, సహకారంతో జీవించడం నేర్చుకోండి. ఒకసారి మీరు పెద్దవారైతే యిక మీకు ఏదైనా బోధించడం కష్టమైపోతుంది. పెద్దవాడి సమస్య ఏమిటంటే తాను చాల తెలివైన వాడిననీ, ఎవరి సలహా తనకు అవసరం లేదనీ అనుకోవడం.

"మీ పాఠశాలలు, యిండ్లలో కొట్లాటలుంటే వాటిని నిర్వహించడం కష్టం. సుహృద్భావ సూచకంగానే దేశాలమధ్యగల వివాదాల్ని పరిష్కరించుకోవాలి" అని నెహ్రూ అన్నారు.

ఆ తరువాత నెహ్రూ పిల్లల సందేశాన్ని స్వీకరించి సాంస్కృతిక కార్యక్రమాన్ని కొంతసేపు తిలకించారు.

భారత మాత

న్యూఢిల్లీ, అక్టో 23

దేశంలోని ఎవరినీ అనాథ శిశువు అనకూడదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఐక్యరాజ్య సమితి దినోత్సవం సందర్భంగా పిల్లల సభలో ప్రసంగిస్తున్న ప్రధాని "ఈ దేశంలో అనాథులులేరు. అధమం ఒక తల్లి అయినా-భారత మాత-ప్రతి వారికీ ఉంది" అన్నారు.

హిప్నోటిజంతో మోసగించేవారు!

9 మందిస్త్రీలుకూడ ఉన్న అంతర రాష్ట్రీయదొంగలగుంపు అరెస్టు

అలహాబాద్, అక్టో 23

అంతర రాష్ట్రీయ మోసగాండ్ర జట్టుఒకటి గత రాత్రి యిక్కడ నగర పోలీసులచే అరెస్టు చేయబడింది- అరెస్టయిన వారిలో అయిదుగురు పురుషులు, తొమ్మిదిమంది స్త్రీలు, అరడజను పిల్లలు ఉన్నారు.

ఇండో- పాకిస్తాన్ పాస్‌పోర్టులు, కరెన్సీనోట్లు, బంగారు ఆభరణాలు, ఖరీదయిన చీరలు, పాత్రలు, అనేక యితరవస్తువులు వారినుండి స్వాధీనపర్చుకోబడినవి. ప్రయాగ రైల్వే స్టేషను సమీపంలోని ఒక చెట్టుక్రింద వీరు విశ్రమిస్తుండగా అరెస్టులు జరిగినవి-

గత నాలుగయిదు రోజులుగా వీరు ప్రజల్ని హిప్నోటైజుచేసి రొక్కం, ఆభరణాలు, చేతిగడియారాలు, యితరవస్తువులుఅపహరించినట్లు తెలుస్తున్నది-

పంజాబ్‌లోని వివిధ ప్రాంతాలకు చెందిన యీ మోసగాండ్రు 1947 కలతలలో తూర్పు పంజాబ్‌లోని తమ యిండ్లను విడిచిపెట్టినారు-

భవన నిర్మాణ సంఘం ఎన్నికలు

హైదరాబాద్, అక్టో 23

ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ డి. రామస్వామి అధ్యక్షతన జరిగినపుడు కనీస వేతన నిర్ణాయక సంఘ సూచనలను అమలుపరచవలెనని తీర్మానించింది. కార్యదర్శి శ్రీ ఆర్. దేవ్‌రాజ్ సంఘ కార్యకలాపాలనుగూర్చి నివేదిక చదివారు.

నూతన సంవత్సరమునకు శ్రీ డి. రామస్వామి మళ్ళీ అధ్యక్షులుగా ఎన్నుకోబడినారు. అదే సమావేశమందు శ్రీ ఎస్. చంద్రారెడ్డి, శ్రీ పి కాశీరాం ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఆర్. దేవ్‌రాజ్ ప్రధాన కార్యదర్శిగాను, శ్రీ బి.ఎన్. రాజ్, శ్రీ బి, లక్ష్మణ్‌రావ్ కార్యదర్శులుగాను, శ్రీ ఎస్ సి. వెంకటస్వామి, శ్రీ పి. ఈశ్వరయ్య వ్యవస్థాపన కార్యదర్శులుగాను, శ్రీ సి. లక్ష్మయ్య కోశాధికారిగాను ఎన్నికైనారు. తొమ్మండుగురితో గూడిన ఒక పాలక వర్గంకూడ ఎన్నుకోబడినది.

మజ్దూర్ సంఘ సభలు

నేటిఉదయంసీతానగరం పి డబ్ల్యు. డి. వర్క్‌షాప్ మజ్దూర్ సంఘ తృతీయ వార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుటకు శ్రీ బి. ఎస్. మహాదేవసింగ్ నిన్నరాత్రి విజయవాడకు బయల్దేరారు. ఈసమావేశానికి శ్రీ జి. రాజారావు (ఎం. ఎల్. సి) అధ్యక్షత వహించెదరు.

అంధత్వ నివారణకు మార్గాన్వేషణ

మనిల్లా సభలో పాల్గొని డా॥ శివారెడ్డి నగరానికి తిరిగిరాక

హైదరాబాద్, అక్టోబర్ 23

ఆసియా -పసిఫిక్ కండ్లకలక సంస్థ మనిల్లా(ఫిలిప్పైన్స్)లో జరిగినప్రథమ మహాసభలో ఆసియా-పసిఫిక్ దేశాల్లో అంధత్వాన్ని నివారించు విషయంపై ప్రధానంగాచర్చ జరిగిందని డా॥శివారెడ్డి నేడిచటతెలియజేశారు. మనిల్లాలో అక్టోబరు 10 నుండి 14 వరకు 5 రోజులపాటు జరిగిన సమావేశాల్లో ఆయన భారత-ప్రతినిధిగా పాల్గొన్నారు ఆసియా పసిఫిక్ ప్రాంతాల్లో అంధత్వము హెచ్చుగా నుండుటకు మశూచి,కంటివ్యాధి మొదలగుఅంటువ్యాధులు, శాస్త్రము తెలియనివారి బూటకపు చికిత్సలు, సరియైన ఆహారం లేకపోవుటయితర ఆర్థికఇబ్బందులు ముఖ్యకారణములని డా॥ రెడ్డి తెలిపారు. 1964 లో జరిగే రెండవమహాసభ ఆస్ట్రేలియాలో జరుగుతుంది. కానియీలోగా జరిగే ఒక సమావేశం 1962 లో ఢిల్లీలో జరుగుతుందని వీరు తెలిపారు. ఈసభలో డా॥ శివారెడ్డి కంటిజబ్బులను గురించి వివరించారు.

ఎగుమతి వలన చక్కెరధర పెరగదు

న్యూఢిల్లీ, అక్టోబరు 23

ఇటీవల అనుమతించ బడిన చక్కెర ఎగుమతి వలన చక్కెర ధరలు పెరగవలసిన అవసరం లేదని అధికారికంగా తెలుస్తున్నది.

భారత చక్కెరమిల్స్ అసోసియేషన్ ద్వారా 50,000 టన్నుల చక్కెరను ఎగుమతిచేసిన తరువాత ప్రభుత్వ ప్రతినిధి ఒకరు దాని వలన దేశంలో చక్కెరధర పెరగదన్నారు.

ఆంధ్ర హైకోర్టుతీర్పును ప్రశ్నిస్తూసుప్రీంకోర్టుకు అపీల్

హైదరాబాద్, అక్టో 23

ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి, న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, శ్రీ ఎ. శ్రీనివాసాచారితోకూడిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఫుల్ బెంచి హిందూ దత్తత, పోషణ చట్టం 1956క్రింద పోషణవివాదంలో సుప్రీంకోర్టుకు అపీల్ చేసుకొనేందుకై అనుమతించింది.

ఈ వ్యవహారమునందు లింగయ్య అనుఒక వ్యక్తిమరణానంతరం 1948లో ఆయనఉంపుడుకత్తె శ్రీమతి లలితాంబ అను బ్రాహ్మణ స్త్రీ, ఆమె కుమారులు లింగయ్య అస్తులను స్వాధీనము చేసుకొనేందుకై అతని సోదరులపై దావావేశారు.

శ్రీమతి లలితాంబ కూడ్రుడయిన లింగయ్యను వివాహమాడ లేదనియు భర్త బ్రతికియున్నందున ఆమె వరుద్ధ స్త్రీ కాదనియు, కనుకనే లింగయ్య అస్తులపై ఆమెకెలాంటి హక్కు లేదనియు ప్రతివాదులు వాదించారు. కాని ట్రయల్ కోర్టు వారి వాదనను అంగీకరించకుండా బ్రాహ్మణ స్త్రీ కి జీవనభృతి నేర్పాటుచేసింది. ఈతీర్పును ప్రశ్నిస్తూ యీవిషయాన్ని వెల్లడించారు. ఈజీవిత చిత్రణలో ప్రతిస్వాతంత్ర్య యోధుని గురించి పదిపంక్తులే ఉంటాయి. ఇది గాక స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనకూడా కొనసాగుతున్నది

స్వాతంత్ర్య సమర యోధుల జీవితాలు

ఒక డైరక్టరీని ప్రచురించాలని భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

దేశంలోని స్వాతంత్ర్య సమర యోధులందరి జీవిత చిత్రణలతో ఒక డైరెక్టరీని ప్రచురించాలని భారత ప్రభుత్వం నిర్ణయించినది.

భారత శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమయూన్ కబీర్ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రసంగిస్తూ యీవిషయాన్ని వెల్లడించారు.

ఆజీవిత చిత్రణలో ప్రతిస్వాతంత్ర్య యోధుని గురించి పదిపంక్తులే ఉంటాయి. ఇది గాక స్వాతంత్ర్యోద్యమ చరిత్ర రచనకూడా కొనసాగుతున్నది

భారత-సోవియట్ వ్యాపారాభివృద్ధి

ఉభయదేశాల మంత్రుల సమావేశంలో వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

ఉభయదేశాల పరస్పర ప్రయోజనానికై ఇండో-సోవియట్ వ్యాపారాన్ని పెంపొందించాలని సోవియట్ విదేశ వ్యాపార మంత్రి ఎన్. ఎస్. పటోలిచేవ్ భారతఉక్కుగనులమంత్రి సర్దార్ స్వర్ణసింగ్‌తో జరిపిన చర్చల సందర్భంగా విజ్ఞప్తిచేయబడింది.

సుమారు గంటసేపు జరిగిన యీ సమావేశంలో సోవియట్ రాయబారి రెండిక్టోవ్ కూడా పాల్గొన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు

(ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి)

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి

శ్రీ జి. వి. కృష్ణారావుగారిలా వ్రాయుచున్నారు.

హైద్రాబాద్ ప్రఖ్యాత నేత్ర చికిత్సకుని వద్ద నా కూతురు కంటి పరీక్ష చేయించి వారు ఇచ్చిన కంటి అద్దములు వాడితిని కాని నా కూతురుకు ఏ మాత్రము ఆ బోడువల్ల లాభము కలుగలేదు తర్వాత నా స్నేహితుని సలహాపై నేత్ర పరీక్ష కొరకు డాక్టర్ లుఖ్మాన్ గారి వారి క్లినిక్ మరియు షోరూం "జనతా ఆప్టిక్స్" నిజాంపాహిరోడ్ హైదరాబాద్ వద్దికి పోయి, నేత్ర పరీక్ష చేయించితిని. వారినుండి ఒక కంటి జోడు తీసికొని నా కూతురుకు వాడితిని. వీరి కంటి జోడువల్ల కంటి జబ్బు నయమై ఏలాటి ఆయాసము లేకుండ అయినది డాక్టరుగారు చాల అనుభవముగల నేత్ర పరీక్షా నిపుణులని చెప్పుటకు ఏలాటి సందేహములేదు. కావున వీరి వృద్ధికి శుభాకాంక్షలందజేయుచున్నాను.

18-1-58 (సం॥)

మీరు కూడ మీ నేత్ర పరీక్ష చేయించుకొని దేశపు ప్రఖ్యాత డాక్టర్ సేవ పొందండి.

నోట్:- మహిళల కొరకు ప్రత్యేక వర్గా ఏర్పాటు కలదు.

కోయనావద్ద నీటిమళ్లింపు

అధిక విద్యుచ్ఛక్తి ఉత్పాదనకయి కోయనానదినుండి ఎక్కువగా నీటిని అరేబియా సముద్రంలోకి మళ్లించడం అవసరమంటూ మహారాష్ట్రప్రభుత్వం గట్టిగా వాదిస్తున్నది. తాముమళ్ళించదలిచిన నీరు మహారాష్ట్రకు న్యాయమయిన హక్కు భుక్తమైన నది నీరు కాబట్టి దాన్ని తామెలాగయినా వాడుకోవచ్చునని వాదన.

ఈ విషయాన్ని చాల ప్రధానముగా జాగ్రత్తగా పరిశీలించడం అవసరం. హైడ్రో, థర్మల్, డీజెల్, అటమిక్ వద్దతుల ద్వారా రకరకాల విద్యుదుత్పా

మీ రవికెలకు
సరిక్రొత్త డిజైనులు
జహాంగీర్ మిల్స్‌వారి
గుడ్డలలో
లభించును

జహాంగీర్ మిల్స్
అహమదాబాద్

JVM. 392 TEL

చిట్ టెండరు నోటీసు

లక్ష్మాపూరు ప్రాజెక్టు హైదరాబాదు జిల్లా, మరియు రామడుగు ప్రాజెక్టు, నిజామాబాదు జిల్లా టెండర్ల అంతిమ తేదీ 30 నవంబరు 1960 వరకు పొడిగించనైనది. టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకము చేసిన వారి కార్యాలయము నుండి 15 వ తేదీ నుంచి 26 నవంబరు 1960 తేదీలోగా పొందగలరు.

ఇతర వివరములు ఇంతకుపూర్వము వెలువడిన నోటీసు ప్రకారమే ఉంచబడినవి.

ఇట్లు
సూపరింటెండింగ్ ఇంజనీర్
పి. డబ్ల్యు డి; మెదక్ సర్కిల్.

4 వ సంయుక్త వారము
ఎం: ఏ. వి. పిక్చర్స్ వారి
* మాంగల్యం *
(తెలుగు)
శ్రీ॥ కాంతారావు, దేవిక, రామకృష్ణ, రాజనాల, రాజశ్రీ.
కమల్ అలంకార్
హైద్రాబాదు సికింద్రాబాదు
ఆటలు: 6-00 మరియు 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్ గలదు.
మార్కండేయ-వరంగల్. పిక్చర్ ప్యాలెస్-నిజామాబాద్.
(Nima) —రాజశ్రీ విడుదల.

నేడే చూడండి! నేడే చూడండి!
రసికహృదయములను రంజింపజేయు
జానపద చిత్రము
మహేశ్వరి ప్రొడక్షన్స్ వారి
రమా సుందరి

శ్రీ॥ కృష్ణకుమారి, గిరిజ, కాంతారావు,
రామకృష్ణ, బాలకృష్ణ, రాజసులోచన.
రాజేశ్వర్ - సికింద్రాబాదు
—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్.

10 వ సంయుక్త వారము
అశ్వరాజ్ వారి
* దీపావళి *
(నరకాసుర కథ)
సాగర్ చిత్రా లక్ష్మి
హైద్రాబాదు సికింద్రాబాదు వరంగల్
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) —పూర్ణా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
శ్రీ విశ్వభారతి ఫిల్మ్స్: "బర్సాత్ కిరాత్"
జమ్ ఉద్ - హైద్రాబాదు.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.
అశోక్ & మనోహర్
హైద్రాబాదు సికింద్రాబాదు.
నేడు 3 ఆటలు: 6-30 మరియు 9-30 గం॥
(Trupix) విజయా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

చిత్రసీమ:

సమాజ వికాస కార్యక్రమంపై ఫిల్ము డివిజను డాక్యుమెంటరీ

నాయకత్వం లేనటువంటి, అభ్యుదయంలో విశ్వాసం లేనటువంటి గ్రామ ప్రజలలో నవచైతన్యం కలిగి సహకార కృషితో గ్రామాభ్యుదయ కృషిని నిర్వహించిన ఒక రసవత్తర గాథ ఈ వారాంతంలో విడుదల కానున్న ఫిల్ము డివిజను డాక్యుమెంటరీ చిత్రంలో వివరించబడింది. ఒక గ్రామ సేవకుడు కార్యదక్షతను ప్రదర్శించి అభ్యుదయంపట్ల విముఖత్వం చూపిన గ్రామ ప్రజలను రూపించి సహకార కృషిపట్ల ఆసక్తి జనింపజేసి, వారి సాయంతో ఆ గ్రామాన్ని అభివృద్ధి చేశారు.

మహారాష్ట్ర, రాజస్థాన్‌లు మిడతలను తరిమికొట్టినవిధానం

మహారాష్ట్ర, రాజస్థాన్ ప్రభుత్వాలు మిడుతల దండులను తరిమికొట్టడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన దృశ్యాలు ఫిల్ము డివిజను తాజావార్తా చిత్రంలో పొందుపరచబడ్డాయి.

చరిత్రాత్మకమైన జారాములాలో జమ్ము-కాశ్మీరు జాతీయ సభానమావేశం న్యూఢిల్లీలో స్వతంత్ర నైజీరియా అవతరణోత్సవాలు, పశ్చిమ బెంగాలులోని బరహంపూర్ సాంకేతిక కళాశాల స్నాతకోత్సవాలు రాజ్‌గిరిలో జరిగిన అఖిల భారత సమాజ వికాస కార్యక్రమ పరిశీలనా బృందం సమావేశాల దృశ్యాలు కూడా పైచిత్రంలో పొందుపరచబడ్డాయి.

శ్రీ కల్లూరి చంద్రమౌళి ఆదిలాబాద్ జిల్లా పర్యటన

హైద్రాబాద్, అక్టో 28

దేవాదాయ-ధర్మాదాయ, సహకార శాఖలమంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి జిల్లా కలెక్టర్ శ్రీవి శ్రీనివాసాచారి వెంటరాగా ఈనెల 17,18 తేదీలలో ఆదిలాబాదు జిల్లా పర్యటన చేశారు.

ధర్మాదాయశాఖ డైరెక్టర్ శ్రీ త్రియంబక్‌లాల్ వెంటరాగా మంత్రి నిర్మల్ లక్ష్మీనారాయణస్వామి ఆలయమును, బాసర్ నందలి సరస్వతీ ఆలయమును, జైనాబాద్ ఆలయమును, ఆదిలాబాదునందలి ఆలయమును దర్శించి కొన్ని గ్రాంటులను గూడ ప్రకటించారు. భారతదేశము నందలి రెండు సరస్వతీ ఆలయములలో బాసర్ నందుగలఆలయ మొకటి. రెండెవది కాశ్మీరులో నున్నది.

ఆదిలాబాదు నగర మునిసిపాలిటీ అధ్వర్యమున సమర్పించిన పౌరసన్మానమునకు జవాబిస్తూ, ఉత్పత్తికి తోడ్పడే తోటలు మొదలగు వాటిని అభివృద్ధి చేయాలనీ, పంచాయతీ సంఘములు టాక్సులను వసూలు చేయుటయందే తమ దృష్టిని కేంద్రీకరించక యితర ఉత్పత్తి ఆధారములనుండి ఆదాయమును పెంచుకోవాలనీ, మంత్రి శ్రీ చంద్రమౌళి అన్నారు

నగర మునిసిపాలిటీ అధ్యక్షులు శ్రీ రాములు మంత్రిగారి నాహ్వానిస్తూ నగరాభివృద్ధి పనులకై అప్పులను గ్రాంటులను యిప్పించుటకు కోడ్పడవలసిందిగా కోరారు

పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. నరసింహారెడ్డిమంత్రి సేవలను కొనియాడి వారినభినందించారు.



పోతఇనుము మెట్రిక్ తూనిక రాళ్ళను ఈచిత్రంలో చూడవచ్చును.

★ ఆకాశవాణి ★

హైదరాబాద్-ఎ

416.4 మీ (740 కిలోసై)

మంగళవారం అక్టోబర్ 25

ఉ॥ 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 కర్ణాటక సుగమ్ సంగీత్ (మద్రాస్‌నుండి రిలే), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం నాకూ తెలుసులే నాటిక, 1-00 అబీద్ హుస్సేన్ మున్సీ: ఘజల్, 1-15 తసద్దుక్ హుస్సేన్: ఖయాల్, 1-30 వాద్యగోష్ఠి: నిలయ విద్వాంసులు, 1-50 తె-వా, 2-00 అబీద్ హుసేన్ మున్సీ: ఘజల్, 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ), 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

8-45 ఉన్నత పాఠశాలలకు 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సాహిత్యం దిని (విజయవాడ నుండి రిలే), 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 7-50 ప్రసంగము (ఉర్దూ). 8-00 శ్రోతలు కోరిన పాటలు, 8-30 తసద్దుక్ హుస్సేన్: ఖయాల్, 8-45 మహ్మద్ కుతుబ్ ఉద్దీన్, 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కర్ణాటక సుగమ సంగీతం (మద్రాస్ నుండి రిలే) 10-00 తసద్దుక్ హుస్సేన్: ఖయాల్, 10-15 మహ్మద్ కుతుబ్ ఉద్దీన్; సితార్, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాదు - బి

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె. 2-00 ఎం. సీతా రామానుజాచారి, 2-50 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాద్ ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎవలె, 7-45 విజయవాడ వలె, 8-15 హైదరాబాద్ ఎ వలె, 9-15 శాస్త్రీయ సంగీతం, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-00 మహిషాసురమర్దని కథా కాలక్షేపం (విజయవాడ నుండి రిలే), 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-40 భక్తి రంజని, 7-00 తె-వా, 7-15 యస్. నిహెచ్, కృష్ణమాచార్యులు: వయొలిన్, 7-45 సంగీత శిక్షణ, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 సంగీత సమ్మేళనం కర్ణాటక సుగమ్ సంగీతం (మద్రాస్‌నుండి రిలే), 9-00 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైద్రాబాద్ నుండి రిలే). 1-00 పేరంటం, 1-30 లలితసంగీతం, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3 30 వాద్య సంగీతం: కె. సుబ్రహ్మణ్యం: వీణ, 3-45 పాఠశాలలకు, (హైద్రాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని, 7-45 దరిద్రచారుదత్తం (భాస) సంస్కృత నాటిక రేడియో అనుసరణ: పింగళి లక్ష్మీకాంతం, 8-15 ఎస్.సి హెచ్. కృష్ణమాచార్యులు. వయొలిన్, 8-30 కల్పలత-శ్రోతలు కోరిన పాటలు, 9-00 ఆం-వా, 9-15 గీత గోవిందము నుండి అష్టపదులు, 9-30 సంగీత సమ్మేళనం, సుగమ సంగీతం(మద్రాసునుండి రిలే) 10-00 మహిషాసురమర్దని కథా కాలక్షేపం ప్రయాగ నరసింహశాస్త్రి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హెల్తు ఇనస్పెక్టర్ల పరీక్ష

హైద్రాబాద్, అక్టో 28

పూర్వ హైద్రాబాద్ రాష్ట్ర నిబంధనావళి ననుసరించి 1960 డిసెంబరు నెలలో జరుగగల హెల్తు ఇనస్పెక్టర్ల అనుబంధ పరీక్షకు, లోగడ ఈ పరీక్ష తప్పిన అభ్యర్థులనుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి. దరఖాస్తులు హైద్రాబాదు- 20 చిక్కడపల్లిలోని ప్రజారోగ్య (-ఆరోగ్య, విద్య-)శాఖ అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయానికి 1960 డిసెంబరు 1 వ తేదీనాటికి చేరాలి. పై పరీక్షకు కూర్చొనే అభ్యర్థులు ఫీజుక్రింద రు. 8-58 న. పై. లను ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలోగాని లేదా హైద్రాబాద్ స్టేట్ బ్యాంకులోగాని "మేజర్ హెడ్ 28 పబ్లిక్ హెల్తు, మైనర్ హెడ్- మిస్సెలినియస్ పబ్లిక్యులర్స్- 1960 డిసెంబరు పూర్వ హైద్రాబాదు రాష్ట్ర హెల్తు ఇనస్పెక్టర్ పరీక్షకు ఫీజు" అనే పద్దుకు చెల్లించాలి. చలాను అసలు ప్రతిని దరఖాస్తుతో పాటు దాఖలు చేయాలి.

శానిటరీ ఇనస్పెక్టర్ల సర్టిఫికెటు పరీక్ష

1960 డిసెంబరు నెలలో జరిగే శానిటరీ ఇనస్పెక్టర్ల సర్టిఫికెటు 1 వ భాగం పరీక్ష (-లిఖిత-) పరీక్ష డిసెంబర్ 15 16 తేదీలలో జరుగుతుంది.

మౌఖిక పరీక్షకు సంబంధించిన టైమ్‌టేబిల్ తరువాత ప్రకటింపబడుతుంది. లిఖిత, మౌఖిక పరీక్షలు రెండూకూడా హైద్రాబాదులోని ఉస్మానియా వైద్యకళాశాల, విశాఖపట్నంలోని ఆంధ్ర వైద్యకళాశాల, గుంటూరు వైద్య కళాశాలలలో జరుగుతాయి.

అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు తెలుపు కాగితాలు పై కళాశాలలలోని సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్‌శాఖ నోటీసు బోర్డుపై పరీక్ష ప్రారంభం కావడానికి మూడురోజులు ముందు అంటించబడతాయి.

ఈ పరీక్షకు కూర్చుంటున్న ఆంధ్ర ప్రాంతపు అభ్యర్థులు, పూర్తి పరీక్షకయితే రు. 20 లు, ఒక సబ్జెక్టుకయితే రు. 10 ల ఫీజు చెల్లించవలసి వుంటుంది. తెలంగాణా ప్రాంతపు అభ్యర్థులు పూర్తి పరీక్షలైనా లేదా ఒక సబ్జెక్టుకయినారు, 8,58 న. పైసలు చెల్లించాలి.

ఫీజు మొత్తాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని ఏదైనా ప్రభుత్వ ట్రెజరీలో "మెడికల్ మిస్సెలినియస్" అనే పద్దులకు జమకట్టి, రశీదులను దరఖాస్తుతో జతపరిచి, పైన పేర్కొన్న కళాశాలలో తాము ఎక్కడినుంచి పరీక్షకు హాజరు కాగోరితే అక్కడి ప్రిన్సిపాలుకు 1960 నవంబరు 15 వ తేదీనాటికి అందజేయాలి.

గోవాకు సంబంధించిన వివరాలు

తాము సమితికి తెలపనవసరం లేదనే పోర్చుగల్ వాదం ఖండన

న్యూఢిల్లీ, అక్టోబర్ 28

భారత విదేశాంగశాఖప్రచురించిన ఒక పుస్తకంలో తన కాలనీలలోని పరిస్థితులపై సమాచారాన్ని ఐక్యరాజ్య సమితికి అందజేయనవసరము లేదనే పోర్చుగల్ వైఖరి ఖండించబడింది.

ఐక్యరాజ్యసమితి చార్టర్‌లోఆవిధముగా సమాచారాన్ని అందజేయాలని ఉంది. ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఎన్నిసార్లు వ్రాసినాసమితి చార్టరులోని 73 వ ఆర్టికల్ లో సూచించబడిన వర్గములోని వలస రాజ్యాలు తనకు లేవని పోర్చుగల్ పేర్కొన్నది.

డి.బి.ఆర్. కార్మిక సంఘం

హైదరాబాద్, అక్టోబరు 23

డి. బి. ఆర్. మిల్లు కార్మిక సంఘ కార్యవర్గం అత్యవసర సమావేశము జరిపి ఉపాధ్యక్షులు శ్రీ గండయ్యను అధ్యక్షులుగాను, శ్రీ ఎ. రాజప్పను సహాయ కార్యదర్శిగానునిర్ణయించింది. ఈయేర్పాటు డిసెంబర్‌లో జరిగే సర్వసభ్య సమావేశమువరకు అమలులో యుంటుంది.

చవుక కార్ల ఉత్పత్తి

సలహా సంఘం సభ్యుల పేర్ల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టో 28

ప్రభుత్వ రంగంలో చవుకకార్లను ఉత్పత్తి చేయడంలో భారత ప్రభుత్వానికి సలహాఇవ్వడానికి నెలకొల్పిన సంఘం సభ్యుల పేర్లను భారత ప్రభుత్వం ప్రకటించింది:

రైల్వేబోర్డు మాజీ అధ్యక్షుడు శ్రీ జి. పాండే యీ సంఘానికి అధ్యక్షులు. శ్రీ పాండే ప్రముఖ ఇంజినీరు, ఇటీవలివరకూ హిందూస్థాన్ స్టీల్ లిమిటెడుకు అధ్యక్షులు.

ఈ సంఘం సభ్యులు: శ్రీ జి. వి. లాల్, అదనపు కార్యదర్శి, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ, శ్రీ వి. కె. ఆర్. మేనన్, డైరెక్టరు, అంతర్జాతీయ కార్మిక సమాచార కేంద్రం భారతీయశాఖ, న్యూఢిల్లీ, శ్రీ కె. ఎల్. ఘోయి, సంయుక్త కార్యదర్శి, ఆర్థిక మంత్రిత్వశాఖ, రియర్ అడ్మిరల్ డి. శంకర్, కంట్రోలరు జనరలు, రక్షణ ఉత్పత్తులసంస్థ, కేంద్ర రక్షణమంత్రిత్వశాఖ, డాక్టర్ వి. డి. కలేల్కర్, సీనియరు ఇండస్ట్రియల్ అడ్వైజరు, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ.

మోటారు కారు పరిశ్రమను గురించిన అడ్‌హాక్ కమిటీ ని వేదికపై రెండటి నెలలో ప్రభుత్వం చేసిన తీర్మానంలో చవుక కార్ల తయారీ విషయంలో సలహా ఇవ్వడానికి ఒక సంఘాన్ని నెలకొల్పుతామని భారత ప్రభుత్వం తెలియజేసింది.

ఈ సలహా సంఘం తమ నివేదికను నాలుగు నెలలలో అందజేస్తుంది. భారతదేశంలో ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి చేయడానికి వీలున్నదని యీ సంఘం భావించిన కార్ల నమూనాలన్నింటినీ పరిశీలించి, ఫ్యాక్టరీవద్ద రు. 5000 లు ధరవుండి, సాలీనా 50 వేల కార్ల ఉత్పత్తి సాధ్యమయ్యేకారు లేక కార్ల నమూనాలను సిఫార్సు చేస్తుంది. సాలీనా అట్టి 20,000 కార్ల ఫ్యాక్టరీవద్ద ధర అంచనాలను కూడా ఆ సంఘం ఇస్తుంది. ఆ విధంగా ఉత్పత్తి అయ్యే కార్లకు మొదటినుంచీ దేశంలోని విడిభాగాలనే ఎక్కువగా వుపయోగించి ఉత్పత్తి ప్రారంభించిన మూడేళ్ళలో పూర్తిగా దేశంలో లభించే విడిభాగాలను వుపయోగించేట్లు వుండాలి.

కార్ల తయారీకి పెట్టుబడి, అవసరమయ్యే విదేశ మారకద్రవ్యం, ఉత్పత్తివ్యయం, మొదలైన వాటన్నింటినీ యీ సంఘం సవివరంగా పరిశీలిస్తుంది. అందుకనువైన స్థలం లేక స్థలాలనుకూడా సూచించాలని ప్రభుత్వం యీ సంఘాన్ని కోరింది.

ఈ సంఘానికి పూర్తికాలపు కార్యదర్శి త్వరలోనే నియమించబడతారు. ఈ లోగా ఉత్తర ప్రత్యుత్తరాల యీ క్రింది చిరునామాతో జరపాలి. "సెక్రటరీ, కార్ ప్రాజెక్టు కమిటీ, మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, న్యూఢిల్లీ."

ప్రధాని నెహ్రూ

న్యూఢిల్లీ, అక్టోబర్ 23

ప్రధాని నెహ్రూ అక్టోబర్ 27న భిలాయ్ వెళ్ళి ఉక్కు ఫ్యాక్టరీ రైలు మిషనరీకి ప్రారంభోత్సవము చేస్తారు. ఆయన ఫ్యాక్టరీలోని వివిధభాగాన్ని చూస్తారు. సాయంత్రం ఆయన బహిరంగ సభలో ప్రసంగిస్తారు.

ఆయన అక్టోబరు 28, 29 తేదీలలో రాయిపూర్ ఎ.ఐ.సి.సి. సమావేశములో పాల్గొని అక్టోబర్ 30న రాజధానికి తిరిగివస్తారు.

ఆర్.టి.సి. సహాయనిర్వహణ కార్యదర్శి రాజీనామా

హైద్రాబాద్, అక్టోబరు 23

ఐ ఎన్ టి.యు సి కి అనుబంధంగా నున్న నగర ఆర్. టి. సి. సంఘం సహాయ నిర్వహణ కార్యదర్శి శ్రీ సుభాన్ తన పదవికి రాజీనామాఇచ్చి ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్ ఉద్యోగుల సంఘములో చేరారు. ఐ ఎన్.టి.యు.సి. ఆర్.టి.సి సంఘమునందు నిలికలు కలిగించుచున్నందుకు నిరసిస్తూ శ్రీ సుభాన్ పైవిధంగా చేశాడని ఒక పత్రంలో ప్రకటించబడినది.

మీ ఊహాగానములకంటె ఉన్నతమైన గాథా చిత్రము.
ఇంపైనపాటలు, పొంపైన నృత్యములకు
అశోక్ పిక్చర్స్
కల్పన

శ్రీ॥ అశోక్‌కుమార్, పద్మిని, రాగిణి, ఎస్. నజీర్, సుందర్.
అచలసహదేవ్ తదితరులు.
దర్శకత్వం: రాఖ్. సంగీతం: ఒ. పి. నయ్యర్.
తేదీ, థియేటర్లకై నిరీక్షించండి!
(Trupix) —ఆగస్ట్ పిక్చర్స్ విడుదల.

కె. ఆసిఫ్స్
మొగల్-ఎ-ఆజం
సంగీతం: నౌషాద్.

12 వ సంయుక్త వారం
ప్యాలెస్ ప్యారడైజ్
హైద్రాబాదు సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-00, 6-30, 9-30 గం॥
నేడు 2 ఆటలు: 6 30 మరియు 9-45 గం॥
గమనిక:- ప్యారడైజ్ టాకీసు, లోయర్‌క్లాసులకు ప్రత్యేక స్థలము.
అశోక్ - నిజామాబాదు. మోహన్ - బోరంగాబాద్. లిబర్టీ - నాందేడ్.
విజయ- లాతూర్. రాజ్‌మహల్- జాల్నా,
(Bahar) —జెమినీ విడుదల.

ఉభయనగరాలలో గొప్ప వినోద ప్రదర్శనం
* ఛలియా *
శ్రీ॥ రాజ్‌కపూర్, నూతన్, ప్రాణ్, రెహమాన్, శోభన సమర్థ్.
నడచుచున్న థియేటర్లు:
దిల్ షాద్
సుల్తాన్ బజార్
ఆటలు: 3-15, 6-30 మరియు 9-30
ప్రికాష్
మంగల్ హాట్
మినర్వా
సికింద్రాబాద్.
ఆటలు: 6-30 మరియు 9-30
జనతా చిత్రా రిలీజ్.

8 వ సంయుక్త వారము
పి. వి. వి. యస్. యం. వారి
భట్టి విక్రమార్క (తెలుగు)
దీపక్ మహల్ అజంతా
హైద్రాబాద్. సికింద్రాబాదు.
నేడు 2 ఆటలు: 6-00, 9-30 గం॥
రాజరాజేశ్వరి-వరంగల్ శ్రీ ప్రభాత్-నిజామాబాద్.
హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్.
(Nima) —అమర్ పిక్చర్స్ విడుదల.

గోలకొండ గ్రంథాలయము

శ్రీ రామకృష్ణుని జీవిత చరిత్ర కాలమనే మహాప్రవాహంలో వ్యక్తి జీవితం సూక్ష్మాతి సూక్ష్మమైనది. అంకాలచెట్టు ఆకుల మాదిరిగా వివిధ పరిణామాలకులోనై పండు వారినేలమీద రాలిపోవలసినదే. ఐతే కొందరు మాత్రం నక్షత్రాల మాదిరి ఒక నిర్దిష్ట పథంలో సరియైన క్రమంలో ప్రయాణంచేసి రాణిస్తారు. ఇతరులకు ఆదర్శప్రాయులవుతారు. అట్టి వారే మహాపురుషులు, వారి జీవితాలు ఇతరులకు ఆదర్శనీయాలు, వారి ఉపదేశాలు శిరోధార్యాలు. అనంతమైన కాలంపై వారు వేసే ముద్ర చెరపరానిది.

ప్రతి ఒక్కరూ ఒంటరిగా పుట్టి ఒంటరిగా చనిపోవలసిందే. ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని మోక్షాన్ని స్వయంగా స్వీయకృషితో సంపాదించుకొనవలసినదే. అపరోక్షంగాను నిరపేక్షంగాను స్వానుభవంతోను తెలుసుకోవలసిన జీవన సత్యాన్ని ఒకర్ని యాచించిగాని అప్పుగా కాని కొనుక్కోలేం. ప్రతిమనిషి తన జీవన పథాన్ని మార్గాన్ని తానే నిర్ణయించుకోవాలి. ఇందుకు మహాపురుషుల జీవిత చరిత్రలు తోడ్పడుతవి.

జీవన క్రమంలో ప్రతి ఒక్కరూ తమధర్మాన్ని సక్రమంగా నిర్వహించడం నేర్చుకోవాలి. వ్యక్తిత్వాన్ని సరిదిద్దుకోవాలి. సకాలంలో అందే జ్ఞానమే జీవితాన్ని పరిపక్వ స్థితికితెచ్చి పూర్ణత్వాన్ని చేకూరుస్తుంది. ఐతే మనం ఒకరి కొకరం తోడ్పడవచ్చు కాని ఒక కుటుంబంలోని వారికైనా సరే కొనకు తండ్రికొడుకూ తల్లి కూతురుకైనా సరే ఎవరిత్రోవ ఎవరి జీవితము ఎవరి విజ్ఞానము వారిదే.

శ్రీ రామకృష్ణులు జగద్గురువులు, కామినీ కాంచన త్యాగముపదేశింప భారతీయ పూర్వమతాచార్యులందరి శక్తుల రూపొందించుకొని ఆవిర్భవించిన సర్వమత సమన్వయ స్వరూపులు. శ్రీ వివేకానందుని మాటలలో వీరి జీవితం ప్రపంచానికి ఇచ్చిన ఉపదేశాలకంటే సహస్ర గుణాధికముగా ఉపనిషత్తులపై పజీవభాష్యము. ద్వైతము విశిష్టాద్వైతము అద్వైతము అనునవి ఆత్మ విశ్వాసమున క్రమావస్థలని వీరి సిద్ధాంతము. అన్యమతముల సహనశాన్తిని బోధిస్తూ అవిగూడా ముక్తి మార్గములేనని అంగీకరింపవలయునని వీరు బోధించారు.

ఇట్టి వీరి చరిత్రను సరళము సుబోధకమైన శైలిలో రచయింపచేసిరు. 2-75 న. పై. శ్రీ చిరంతనానందస్వామి భీమవరం పశ్చిమ గోదావరిజిల్లా (ఆం. ప్ర) అందచేశారు. రచయితగూడా వారే ఈ గ్రంథానికి పీఠికా తిలకాన్ని దిద్దినది శతావధాని శ్రీ వేలూరి శివరామశాస్త్రి. ఈ గ్రంథానికి ఢిల్లీ సాహిత్య అకాడమీ రు. 5 వేల బహుమానాన్ని ఇచ్చినది.

నరసమాంబ

ఒక ఆదర్శ గృహిణి జీవిత చరిత్ర రచన:- శ్రీ తాడిమళ్ళ జగన్నాథరావు భీమవరం పశ్చిమ గోదావరిజిల్లా. వెల అమూల్యం.

పఠనాసక్తంగా ఉండే రచనలందు జీవిత చరిత్రలు తొలిబోవకు చెందుతవి. ఒక ఆదర్శ గృహిణి తన కుటుంబాన్ని వివిధ ఒడుదొడుకులనుండి ముందుకు తీసుకొనివెళ్ళి ఎలా సరిదిద్దినదీ దీనిలోనవల మాదిరిగా వర్ణింపబడినది. రచనా సంవిధానంలో సాధారణ జీవిత చరిత్రలకన్నా దీనికి గల విశిష్టత ఇదే. దేశకాలపాత్రములు ఎరిగి ఎలా వ్యవహరించాలో ఈ రచన బోధిస్తున్నది. దీనిలో దుస్సాధ్యమగు విషయాలేవీ వర్ణించబడలేదు. నిరాడంబర జీవితం, కుటుంబ క్షేమంతో పాటు ఇరుగు పొరుగుల సంక్షేమానికి లక్ష్యశుద్ధితో కృషిచేయడం వంటి ఉదాత్తమైన గుణములు సంసార జీవనాన్ని సుఖవంతం చేస్తాయని ఈ గ్రంథం సందేశాన్నిస్తున్నది. ఇట్టి రచనలు గృహిణులు పఠింపదగినవి.

మన రాజకీయాలు

రచన:- శ్రీ మామిడిపూడి వేంకటరంగయ్య. తెలుగు విద్యార్థి ప్రచురణలు మచిలీపట్టణం. వెల 75 న. పై.

దేశం స్వాతంత్ర్యాన్నిపొంది పదమూడు సంవత్సరాలైంది. ఐనా ఆశించినంతగా అన్ని రంగాలలో అభివృద్ధి కాన్పించడంలేదు. దానికి కారణం అధికారంలోఉన్న పక్షం ప్రతిపక్షాలు తమతమ పాత్రల సక్రమంగా నిర్వర్తించక పోవడమేనని సహేతుకంగా దీనిలో కారణాలు చర్చింపబడినవి. నేటి భారత రాజకీయాల తీరుతెన్నులు ఎలా ఉన్నాయో అవగాహన చేసుకొనుటకు ఈ గ్రంథంఉపయోగపడగలదు. దేశాభ్యుదయ సాధనపట్ల బాధ్యతాయుతంగా అన్ని రాజకీయ పక్షాలు ప్రజలు కృషి చేయవలసి ఉన్నది. వక్రమార్గాలు ప్రమత్తతతో మెలగడం అవాంఛనీయం. నేటి లోపాలుదిద్దబడినప్పుడే మనం ఆశిస్తున్న అభివృద్ధి సాధ్యం. ఇందుకుగాను ఈ గ్రంథం విద్యార్థి వర్గాన్నియువలోకాన్ని తగువిధంగా జాగరితం చేయగలదు. ఇట్టి ప్రచురణలు ప్రస్తుత పరిస్థితుల్లో ఆహ్వానింపదగినవి.

మహారుద్రీయం

కన్నసామి రచన ఇది. వెల రు. 1-50 ప్రాప్తిస్థానం:- శోభా ప్రచురణలు విజయనగరం.

ఇది ఒక చారిత్రాత్మక నాటకం. థియేటర్ సెంటర్ ఆఫ్ ఇండియా వారు నిర్వహించిన నాటక రచన పోటీలో బహుమతి గెల్చుకొని పలువురి ప్రశంసల నందుకొన్నది.

క్రీ.శ. 12వ శతాబ్దంలో కాకతీయ యువరాజు మహాదేవునికి మహారాజు రుద్రదేవునికి కలిగిన వైషమ్యాలు సంఘర్షణ ఇందు హృదయంగమంగా చిత్రించబడినవి. సంభాషణలు ఆకర్షకంగా ఇతివృత్తానికి తగినట్టు రచింపబడినవి. యువరాజు మహాదేవ్ తన పొరపాటును గ్రహించి పశ్చాత్తప్తుడవడంతో కథ సుఖాంతంగా ముగుస్తుంది.

ఆంధ్రజాతి సంస్కృతిని చరిత్రను సువ్యక్తంచేసి ఉద్దీపింపచేసే ఇట్టి రచనల అవశ్యకత నాటక రంగానికి చాలా కలదు.

లక్ష్మి నిర్దోషి

జానపద నవల వెల రు. 1-50 న. పై. రచయిత షేఖ్ మదార్ ప్రకాశకులు షేఖ్ బందేలి భానాపూర్ శా॥ నర్సంపేట జిల్లా వరంగల్.

లక్ష్మి ఒక వణిక్పుముఖుని కూతురు, తండ్రి సోదరుడు వ్యాపార నిమిత్తము దూరపు పట్టణానికి వెళ్ళడం ఈ బాలిక వివిధ కష్టాలను ఎదుర్కొనవలసి రావడం, తిరిగి తండ్రి కూతురు సోదరుని కలయిక ఆకర్షణీయముగా వర్ణింపబడినవి. ఇందులో లక్ష్మిపడిన ఇబ్బందులు అనుభవించిన కష్టాలు ఎదుర్కొన్న పరీక్షలు చక్కగా చిత్రితమైనవి. కథ ఆహ్లాదకరముగాను ప్రబోధాత్మకముగాను నడచినది.

చమత్కార గణితం

వెల 75 న. పై. రచయిత కె. మన్నాజి రిటైర్డు టీచర్ ముఖ్తల్ జిల్లా మహబూబ్‌నగరం (ఆం ప్ర.)

ఈ రోజులలో విద్యార్థులకు సులభముగా అవగాహనమయ్యేలారచింపబడిన గణితగ్రంథాలు అరుదు. అట్టి కొరతను తీర్చేలఘుపుస్తకాలలో ఈ చమత్కార గణితం ఒకటి. ఇదిప్రధానముగా గుణకారమునకు సంబంధించినట్టిది. ఇందు పదహారు నూతన పద్ధతులు గుణకారమును సులభతరము చేయుటకు ప్రతిపాదింపబడినవి, వీనిలో కొన్ని రెండంకెల సంఖ్యలకే వర్తించును. మరికొన్ని యితర పద్ధతులు గూడా కలవు.

శ్రీ మన్నాజిగారి పద్ధతుల బాలురకు బోధించినచో ప్రారంభదశనుండి విద్యార్థులకు గణితశాస్త్రంలో ఆసక్తి హెచ్చగలదు.

ఆంధ్రభోజుడు, వీర సోదరులు, ఆంధ్రకేసరి:

ఈమూటి రచయిత శ్రీ బులుసు వెంకట రమణయ్య, ప్రకాశకులు: బాలసరస్వతీ బుక్ డిపో, -కర్నూలు (ఆం.ప్ర). ఒక్కొక్క దాని వెల 62 నయాపైసలు.

బాల సాహిత్యమునకు చెందిన ఈ లఘుపుస్తకములు పిల్లలకు సుబోధకముగా వ్రాయబడినట్టివి. ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు. శ్రీకృష్ణదేవరాయల చాతుర్యం కవిశిల్ప పండితాదరణప్రసిద్ధములు. కట్టబొమ్మ వీరసోదరుల ప్రతిభ శౌర్య సాహసములు అనన్యసామాన్యమైనవి. దేశభక్తి ప్రపూరితమయినవి. ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం చరిత్ర ప్రతి విద్యార్థి తెలుసుకోతగినది. ఇట్టి మహామాన్వితులు త్యాగమూర్తుల ఉదాత్త చరిత్రలు బాలురకు అవశ్య పఠనీయాలు ఇట్టి రచనల అందించిన శ్రీ బాలసరస్వతీ బుక్‌డిపోవారి కృషి ప్రశంసనీయము.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్

ప్రకటన నెం. (24) 1960-1961

ఆంధ్రప్రదేశ్ కో ఆపరేటివ్ సబార్డినేట్ సర్వీసుకు దిగువ పదవులకు వాటికి ఎదురుగా చూపబడిన ఖాళీలసంఖ్యకు నేరుగా రిక్రూట్ చేసుకొనుటకు హైదరాబాద్‌లో 1960 డిశంబర్‌లో నిర్వహించబడు పోటీపరీక్షకు తెలంగాణ ప్రాంతములో 15 సంవత్సరముల నివాసము గలిగియున్న అభ్యర్థుల నుండి 22-11-1960 సా॥ 5-0 గం॥ వరకు అందునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి.

(I) నిమ్నజాతులు, కొండతరగతులు వెనుకబడ్డ తరగతుల అభ్యర్థులనుండి కో ఆపరేటివ్ సొసైటీల, సీనియర్ ఇన్‌స్పెక్టర్ల పదవులకు మాత్రమే 82

(II) అన్నివర్గముల వారినుండి కో ఆపరేటివ్ సొసైటీల, జూనియర్ ఇన్‌స్పెక్టర్లు ... 332

విద్యాయోగ్యతలు :- (I) సీనియర్ ఇన్‌స్పెక్టర్లు:- ఆంధ్రప్రదేశ్ లేక మద్రాసు రాష్ట్రములోని యూనివర్సిటీ యొక్క ఇంటర్‌మీడియేట్ లేక పి. యు. సి. పూర్తి పరీక్ష లేక సమానమైన విద్యాయోగ్యతలు (స్వదేశి లేక విదేశి) గలిగి యుండవలెను.

II. జూనియర్ ఇన్‌స్పెక్టర్లు:- (I) నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డవారు, మరియు మన్య ప్రాంతీయులకు;— సాధారణ కనీస విద్యాయోగ్యతలు: (II) ఇతరులకు- రాష్ట్రములోని యూనివర్సిటీలలో ఇంటర్ మీడియేట్ లేక పి. యు. సి. పూర్తిపరీక్ష లేక దానికి సమానమైన విద్యాయోగ్యతలు (స్వదేశి లేక విదేశి) గలిగి యుండవలెను.

గమనిక :- కో ఆపరేటివ్ సొసైటీలలో 5 సంవత్సరముల సర్వీసు పొందిన సూపర్‌వైజర్లు కొన్ని నిబంధనల ననుసరించి కో ఆపరేటివ్ సొసైటీల జూనియర్ ఇన్‌స్పెక్టర్ల పదవులలో నియామకమునకు అర్హులు.

వయస్సు :- (I) సీనియర్ ఇన్‌స్పెక్టర్లు:- 1-7-1960 కి 35 సం॥ లోపు.

(II) జూనియర్ ఇన్‌స్పెక్టర్లు:- (ఎ) వార్ సర్వీసు అభ్యర్థులు తమకై నిర్ణయించబడిన యోగ్యతలు కలిగియున్నవారు. 1-7-1960 కి 40 సం॥ లోపు వయస్సు వుండవలెను.

(బి) ఇతరులకు : 1-7-1960 కి 30 సం॥ లోపు వుండవలెను.

గమనిక :- వయఃపరిమితి విషయములో రియాయితీ యివ్వబడిన అభ్యర్థుల వర్గములను "అభ్యర్థులకు కమీషన్ సూచనలలో పేర్కొనబడినవి"

వేతనము :- సీనియర్ ఇన్‌స్పెక్టర్లు, నెలకు రు. 90-4-110-5-7½-130.

జూనియర్ ఇన్‌స్పెక్టర్లు: నెలకు రు: 62-3-92-4-120.

పూర్తి వివరములు మరియు దరఖాస్తు ఫారములను, పదవి పేరు, సరైన స్టాంపులను మరియు అడ్రసుగల కవరును వ్రాత మూలకమైన దరఖాస్తు వెంట జతపరచి పంపేయెడల, సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమీషన్, హైద్రాబాదు నుండి పొందవచ్చును పైన పేర్కొనబడిన వివరములు లేని దరఖాస్తులు పరిశీలించబడవు.

నోటు:- స్వంత అడ్రసుగల కవరు 9" సైజు గలిగి, 15 న పై. విలువగల స్టాంపు అంటించి యుండవలెను.

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd At the Golkonda Printing Press Hyderabad (A. P

ఇబ్రాహీం పట్నము గ్రంథాలయము

ఇబ్రాహీంపట్నం, అక్టో 23

ఇబ్రాహీం పట్టణము తాలూకా స్థానికములో సుమారుఆరుమాసాలకు పూర్వము ప్రభుత్వ పక్షమున ఆంధ్రప్రదేశ్ కేంద్ర గ్రంథాలయము (సికింద్రాబాద్)నకు అనుబంధముగా శాఖా గ్రంథాలయము నెలకొల్పబడినది.

ప్రస్తుతము ఈ గ్రంథాలయములో మొత్తం గ్రంథముల సంఖ్య 14వందలు ప్రస్తుతము గ్రంథాలయమునకు గోలకొండ, ఆంధ్రపత్రిక, ఆంధ్ర ప్రభలును, హిందూ, దక్కన్ క్రానికల్, ఫ్రీప్రెస్‌లును, నవభారత్‌యును, సియాసత్ మున్నగు పత్రికలు వచ్చుచున్నవి. ఇంకావారపత్రికలలో ఆంధ్రపత్రిక, ఆంధ్రపత్రిక, కృష్ణా, స్వతంత్రులును, ఇంగ్లీషులో ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ, స్పోర్టుఅండ్ ఫ్యాన్‌టీం, హిందిలో ధర్మయుగ్ మొదలగునవియును, పక్షమాసపత్రికలలో భవాని జనరల్, రీడర్స్ డైజెస్టు, ఫిలిం ఫేరులును, భారతి, ఆంధ్రప్రదేశ్, చందమామ మున్నగునవి తెప్పించ బడుచున్నవి. యింతవరకు గ్రంథాలయము ప్రారంభింప బడినప్పటినుండి గ్రంథాలయమునకు వచ్చినపాఠకులసంఖ్యసుమారు ఆరువేలకు మించినది. పాఠకులకుఇవ్వబడిన గ్రంథముల సంఖ్య 35 వందల వరకు కలదు. ప్రతిదినము ఈ శాఖా గ్రంథాలయము అధికార, అనధికార పురప్రముఖులతోడను, సామాన్యప్రజానీకముతోడను, విద్యార్థుల తోడను నిండుకొని ఉంటున్నది.

...—

జాతీయ బాలబాలికల దినోత్సవము

జగ్గయ్యపేట, అక్టోబర్ 23

ఈ సంవత్సరం నెహ్రూ జన్మదినమున "జాతీయ బాలబాలికల దినోత్సవము" పంచాయతీ పక్షమున సమధికోత్సాహముతో జరుపుటకుగాను పంచాయతీచే ఎన్నుకోబడిన "కార్యనిర్వహణ కమిటీ" పంచాయతీ అధ్యక్షులు శ్రీ సామినేని విశ్వనాథం అధ్యక్షతన జరిగింది. హైస్కూలు హెడ్మాస్టర్, పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, (కార్యనిర్వాహక కమిటీ సభ్యులు), మరికొందరు ప్రత్యేక ఆహ్వానితులు హాజరయినారు.

నవంబరు 14వతేదీ ఉదయం తుదిపోటీలు జరుగుటకు వీలుగా స్థానికోన్నత పాఠశాల బాలబాలికలకు వివిధ ఆటలలోను, వక్తృత్వములోను, వ్యాసరచనలోను, చిత్రలేఖన లోను పోటీలను జరుపుటకున్నూ, పంచాయతీ హైస్కూలుకు "టగ్ ఆఫ్ వార్" పోటీ జరుపుటకున్నూ. 14వ తేదీన నెహ్రూపటముతో ఊరేగింపు జరిపి సాయంత్రం శ్రీ సామినేని విశ్వనాథం బాలబాలికల పార్కు నందు బహిరంగసభ, వైజ్ఞానిక ప్రదర్శనములు జరిపి ఉత్తమనటులకు, ఉత్తమనటికి, ఉత్తమనృత్యమునకు, అంతకుముందు జరిగిన అన్నిపోటీలలోను విజయము పొందినవారికి బహుమతులు నిచ్చుట, స్థానిక అన్నిపాఠశాలల బాలబాలికలకు మిఠాయిలను పంచుట, మొదలుగాగల కార్యక్రమమును విజయవంతముగా నిర్వహించుటకు తీర్మానించారు.

—

ప్రాంతీయ కేంద్ర ఎక్సైజు సలహా సంఘాలు

న్యూఢిల్లీ, అక్టో 23

ప్రతిసెంట్రల్ ఎక్సైజు కలెక్టరు కార్యాలయంలోనూ ప్రస్తుతం పనిచేస్తున్న పొగాకు ప్రాంతీయ సలహా సంఘం, తయారీవస్తువుల సలహా సంఘాలను కలిపివేసి తయారీ వస్తువులు ముడిసరుకులకూ ఒకేసలహా సంఘము ప్రతి ఎక్సైజు కలెక్టరు కార్యాలయములోనూ నెలకొల్పడానికి కేంద్ర రెవిన్యూ బోర్డు నిర్ణయించినదని కేంద్రఆర్థిక మంత్రిత్వశాఖ శాలూకు రెవిన్యూ శాఖ నిన్న పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ప్రస్తుతం ఆ రెండు సంఘాలలోనూగలఅనధికారసభ్యులు కొత్తగా ఏర్పాటుకాబోయే ఒకేఒక సంఘంలో పూర్తిగదువుకు సభ్యులుగా వుంటారనీ. సలహా ఇవ్వడమే ఆ సంఘము యొక్కపని అనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

బొగ్గు ఉత్పత్తి-రవాణా

న్యూఢిల్లీ, అక్టో 23

1960 ఆగస్టులో ఇండియాలో అన్ని బొగ్గుగనులలోను కలిపి 4,202,211 మెట్రిక్ టన్నుల బొగ్గును తవ్వితీసినట్లు, 3,940,405 మెట్రిక్‌టన్నుల బొగ్గును గనులనుండి రవాణా చేసినట్లు తెలుస్తున్నది. 1960 జూలైలో మొత్తం 4,008,060 మెట్రిక్ టన్నుల బొగ్గును తవ్వితీయడం, 3,648,108 మెట్రిక్ టన్నుల బొగ్గును గనులనుండి రవాణా చేయడం జరిగింది.

పశ్చిమ బెంగాలు, బీహారు బొగ్గుగనులనుండి 1960 సెప్టెంబరులో రోజుకు సగటున 4,627 వాగన్లకు బొగ్గు ఎక్కించడం జరిగింది. 1960 ఆగస్టులో రోజుకు సగటున 4,444 వాగన్లలో బొగ్గు ఎక్కించడం జరిగింది. సెప్టెంబరులో ఒకరోజున 5,442 వాగన్లలోకి బొగ్గు ఎక్కించారు. ఆ నెలలో ఏరోజునా ఇన్ని వాగన్లలోకి బొగ్గు ఎక్కించడం జరగలేదు. అదేనెలలో 3 142 వాగన్లలోకి మాత్రమే బొగ్గు ఎక్కించిన రోజు కూడా వుంది. ఆ నెలలో ఇంతతక్కువగా మరేరోజునా బొగ్గు ఎక్కించడం జరగలేదు.

బొగ్గు రవాణాకి 1960 ఆగస్టులో రోజుకి సగటున 237 వాగన్లను కేటాయించగా 1960 సెప్టెంబరులో రోజుకి సగటున 151 వాగన్లు కేటాయించారు. సెప్టెంబరులో పాకిస్తాన్‌కు రోజుకు సగటున 208 53 వాగన్లను కేటాయించడం జరిగింది. మొత్తం ఆ నెలలో పాకిస్తానుకు సుమారు 187,682 టన్నుల బొగ్గును రవాణా చేయడం జరిగింది.

తెలంగాణా ఉపాధ్యాయుల కలవరపాటు

జోక్యం కలిగించుకొమ్మని ముఖ్యమంత్రికి కార్యవర్గం విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టో 23

ప్రభుత్వోపాధ్యాయ సంఘ రాష్ట్ర కార్యనిర్వాహక వర్గపు రెండు రోజుల సమావేశము ఈమధ్య జరిగినప్పుడు సుమారు రెండేళ్ళుగా పరిష్కృతంగా ఉండి తెలంగాణా ఉపాధ్యాయులను కలవర పెడుతున్న సమస్యలను, తాము స్వయంగా కలుగజేసికొని సత్వరంగా పరిష్కరించ వలసిందని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానింపబడినది.

16,17 అక్టోబరు, రెండురోజులు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం ముగిసిన కార్యవర్గ సమావేశానికి శ్రీ జి. ముత్తారెడ్డిగారు రథ్యతత వహించారు. వివిధ పరిషత్తు శాఖల అధ్యక్ష కార్యదర్శులేకాక, ఇతర కార్యకర్తలు కూడ ప్రత్యేకాహ్వానంపై సమావేశంలో పాల్గొన్నారు. కార్యదర్శి నివేదికను సమర్పిస్తూ డి. రామయ్య సంఘ కార్యకలాపాలనులను, తెలంగాణా ఉపాధ్యాయుల కలవర పెడుతున్న వివిధ సమస్యలను సమీక్షచేశారు. అయిదుగంటల సేపు దీర్ఘంగా చర్చించిన అనంతరం, కార్యవర్గం ఈ నివేదికను, అభినందన పూర్వకంగా ఆమోదించినది.

కార్యవర్గం కావించిన మొదటి తీర్మానంలో ఏడాది కంటె ఎక్కువ కాలంనుండి విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ, పేకమెటీ సిఫారసులవలన ఏమీ లాభం పొందని ఉపాధ్యాయుల విషయంలో స్వల్పమైన సర్దుబాట్లకైనా ప్రభుత్వం అంగీకరించక జాప్యం చేస్తున్నందుకు అత్యంత విచారం వెలిబుచ్చబడినది. ఈ స్వల్పమైన సర్దుబాట్లు 81-130; 131-19.; 85-175 మరియు 154-275 గ్రేడ్లలో పనిచేస్తున్న సుమారు మూడువేల మంది తెలంగాణా ఉపాధ్యాయులకు సంబంధించినవి. 81-180 గ్రేడును పేకమెటీ వారు 45-120 కి తగ్గించారు. కాబట్టి ఈ గ్రేడులో పనిచేస్తున్న ఉపాధ్యాయులు కొత్త గ్రేడు స్వీకరించజాలరు. ఇతర ప్రభుత్వశాఖలలో 81-130 గ్రేడును 75-150 కి మార్చారు. కనుక విద్యాశాఖలో పేకమెటీ సిఫారసులు అమలు వచ్చిన నాడు 81-13 గ్రేడులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 75-150 గ్రేడు వర్తించేట్లు చేయుమని సంఘం కోరినది.

ఇదేవిధంగా 85-175 మరియు 130-190 గ్రేడ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, వీటితో "ఇక్వేటు" చేయబడిన 90-200, అందరికీ వర్తించదని పేకమెటీ నియమం విధించినది. అలా అయితే ఈ రెండుగ్రేడ్లలో పనిచేస్తున్న సుమారు వేయిమందిలో ఒక వంద మందికి మాత్రమే లాభం కలుగుతుంది. తక్కిన తొమ్మిది వందల మందికి, విద్యార్హతల నియమం విధించడంవల్ల ఏమీలాభం కలుగదు.

154-275 గ్రేడును పేకమెటీ వారు 90-200 కి తగ్గించారు. కాబట్టి దీనిలో పనిచేస్తున్న సుమారు ఆరువందలమందికి కొత్త స్కేలు వలన లాభం లేకుండా పోయినది. ఇతర శాఖలలో ఈ గ్రేడును వివిధ రూపాలలో పెంచారు. విద్యా శాఖలో ఈ గ్రేడును పేకమెటీ సిఫారసుచేసి 150-280 అనే కొత్త గ్రేడులోకి మార్చవలసిందని సంఘం కోరుతూ వచ్చినది.

రాష్ట్రపునర్విభజన జరిగిన తర్వాత బొంబాయి, మైసూరు రాష్ట్రాల ప్రభుత్వాలకు కూడా, మరాఠ్వాడా, కర్నాటక ప్రాంతాల సంలీనంవల్ల ఇట్టి సమస్యలే ఉత్పన్నంకాగా వేతనాల పునర్విచారణ జరిగినప్పుడు అప్పుడుద్యోగంలో ఉన్నవారికి లాభం కలిగే పద్ధతిలో కొత్త వేతనాల స్కేళ్ళు వర్తింపచేసారు. ఉదాహరణానికి మైసూరు ప్రభుత్వం వారు హైద్రాబాదు కర్ణాటక ప్రాంతంలోని ఉపాధ్యాయులు 81-130 గ్రేడును 75-160కి 130-190 గ్రేడును 85-200 కి మార్చి, అప్పుడు ఉద్యోగంలో ఉన్న ఉపాధ్యాయులకు, ఏ విద్యార్హతలతో నిమిత్తం లేకుండా, కొత్తస్కేళ్ళు వర్తింప చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారుకూడా సంఘం కోరికపై క్రింది గ్రేడ్లు అయిన 42-54. 45-90 మరియు 54-98 స్థాయిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పేకమెటీ సిఫారసు చేసిన కొత్త గ్రేడ్లయిన 80-60 మరియు 45-120, వర్తించేటట్లు ఉత్తర్వులు వెలువరించారు. ఇదే సూత్రం పై గ్రేడ్లకు వర్తింపచేయవలసిందిగా సంఘం కోరుతూ వచ్చినది. పరిస్థితులను క్షుణ్ణంగా చర్చించిన తర్వాత, శాఖల ప్రతినిధుల అభిప్రాయము ప్రకారం, సంఘ ప్రతినిధివర్గం రాష్ట్ర ముఖ్యమంత్రిగారిని కలిసికొని, వారు స్వయంగా ఉపాధ్యాయుల వ్యవహారంలో జోక్యం చేసికొని సత్వర పరిష్కారం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయునట్లు తీర్మానింప బడినది.



జలాభావ-చేత యుగయుగాలుగా ఎండి బీడుపడిపోయిన రాజస్థాన్ ప్రాంతం రాజస్థాన్ కాల్వ పూర్తికావడంతో, దేశంలోని ధాన్యాగారాలలో ఒకటిగా తయారు అవుతుంది.

1958లో ఈకాలువనిర్మాణం ప్రారంభమైంది. దీని త్రవ్వకంక్రింద సుమారు రూ. 150 కోట్లు ఖర్చవుతుందని అంచనా.

పంజాబులోని హరికేనుంచి రాజస్థాన్‌లో జయసాల్మేర్ వద్ద ఉన్న రామగఢ్ దాకా రాగల రాజస్థాన్ కాల్వ బొమ్మను ఈచిత్రంలో చూడవచ్చును.

ఐక్యరాజ్య సమితి వహిస్తున్న పాత్ర

ప్రస్తుత పరిస్థితులలో చాల ప్రధానమైనదని రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్

న్యూఢిల్లీ, అక్టో 23

రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాదు ఢిల్లీలోని విశ్వవిద్యాలయ స్త్రీల ఫెడరేషన్ ఏర్పాటు చేసిన ఐక్యరాజ్య సమితి దినోత్సవాలలో ప్రసంగిస్తూ అన్ని విధాల వివాదాంశాల్ని ఐక్యరాజ్య సమితిలో ప్రతిపాదించి, వాటి పరిష్కారానికి అంతా కృషి ఎదురుచూస్తున్నారంటే సమితి ప్రాధాన్యం తెలుస్తుందన్నారు.

ఈ విధంగా వచ్చిన మార్పు ఆహ్వానించదగినదని ఆయనన్నారు. ఈ విధంగా అంతర్జాతీయ వివాదాలన్నిటినీ శాంతియుత పద్ధతిలో పరిష్కరించుకోవచ్చును. "సమితి ఒక్కటే యీ గురుతర బాధ్యతను నిర్వహించగల సంస్థ" అని ఆయనన్నారు.

ప్రస్తుతం సమితి కూడ అంత మంచి పరిస్థితిలో లేదు. యుద్ధాన్ని అరికట్టకుంటే మొత్తం మానవజాతికి ప్రమాదము వస్తుందన్నారు.

అణు యుద్ధంలో ఓడిన వారికీ, గెలిచిన వారికీ వ్యత్యాసం ఉండదని ఆయనన్నారు.

—

లేఖావళి

రాంపల్లి, చీకురాయి ప్రజల ఇబ్బందులు

ఆర్యా!

ఈ సంవత్సరం సరియగు కాలానికి వర్షాలు లేక పునాస ఆకు పైరులు ఎండి, కరువు కాటకాలకు గురైప్రజలు అన్నపానాదులకు అలమటిస్తున్నారు. ఇట్టి క్లిష్టపరిస్థితులలో అబ్కారీ రకం మొత్తం అగ్రికల్చరల్ కాలేజీ నిర్మాణానికి దాని పూర్వకముగా ఇస్తూ డబ్బు ముట్టినట్లు రసీదులపై సంతకాలు తీసికొని అట్టి డబ్బు మొత్తమును చందా క్రింద జమకట్టుకొనున్న అధికారుల వైఖరి ప్రజల నిరసనకు మూలకారణమగుటనుఏ మాత్రం పొరపాటు కానేరదు.

ప్రజాభ్యుదయముకొరకు జరిగే పనిలో సహకరించటం అవసరమైన విషయమే. ప్రజల నుండి విరాళాలు గ్రహింపవచ్చును, ప్రజలు వారి వారి శక్త్యనుసారం ఇష్టపూర్వకంగా అట్టి వానికై తమ సానుభూతి చూపవచ్చును.

కాబట్టి ప్రజా సౌకర్యంకొరకు నిర్మించు కాలేజీ వ్యవస్థ ననుసరించి అబ్కారీ రకం మొత్తం చందాగా తీసికొనక కాలమాన స్థితి ననుసరించి కొంత పర్సెంటేజి డబ్బునే అబ్కారీ రకం పొందు ప్రతి వ్యక్తి నుండి గ్రహించి, మిగతా అవసరమగు విరాళములు ఇతర వర్గాలద్వారా పొందుట సమంజసమనియు, పర్సెంటేజి పోగా మిగిలిన డబ్బు ఎవరిది వారికి చెందునట్లు చూతురనియు, తహసీల్ సుల్తానాబాద్ అధికారవర్గమునకు ప్రజల మనవి.

ఇట్లు

మౌజె రాంపల్లి, చీకురాయి
కరీంనగర్ | ప్రజా సమూహము.
21-10-60 |

—

నిజాంక్లబ్‌లో బాలలదివసం

దీపావళి సందర్భంగా నిన్న నిజాంక్లబ్‌లో బాలల దివసం జరుపబడినది. మ్యూజికల్ చేర్స్, రంకురాట్నం, వినోద స్వారీలు మొదలగుసవితీకార్యక్రమంలో చేర్చబడినవి. ఈ కార్యక్రమం విజయవంతమగుటకు శ్రీమతి యూసుఫ్ కుమారి సికందర్ అలీ, శ్రీనవాబ్ మిర్జాఅలీ క్లబ్ కార్యదర్శి శ్రీ. ఎస్. ఎం. ఆషన్‌కు సహాయపడినారు. అతిథులకు పిల్లలకు తేనీటివిందు చేయబడినది.

వివిధ పోటీలలో గెలుపొందిన వారికి క్లబ్ అధ్యక్షురాలు రాణి త్రియంబక్‌లాల్ బహుమతుల నొసగారు.

కాంగోలో మొబుటు పరిపాలనకు తుదిఘడియలు

రాజకీయవర్గాల భావన

లియోపాల్డువిల్లి, అక్టోబరు 28

కాంగో సైనిక నాయకుడు కల్నల్ మొబుటు విదేశ ప్రయాణ నిర్ణయం ఆతని సైనిక పరిపాలన అంతమొందడానికి, తిరిగి పార్లమెంటరీ జీవనం కాంగోలో తలెత్తడానికి అవకాశం కల్పిస్తున్నటుల ఇక్కడి అభిజ్ఞవర్గాలు నూచిస్తున్నాయి.

కల్నల్ మొబుటు తాను న్యూయార్కుకు వెళ్ళి, సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డును కలసి, కాంగోలోని సమితి సైనిక వర్గంపై తమకుగల ఫిర్యాదులు వినిపించదలుస్తున్నాడు. తతను లండన్, ప్యారిస్, బ్రస్సెల్స్‌లకుగూడా వెళ్ళి అక్కడి ప్రభుత్వాధినేతలతో సంప్రదింపదలుస్తున్నాడు.

—

మిలాప్ సంపాదకత్వానికి పూర్ణచంద్ర పాకిర్ రాజీనామా ఈ నెల 21 నుండి ఇచ్చారు నవంబర్ 1 నుండి అమర్ భారత్ అను ఉర్దూ దిన పత్రికను వెలువరిస్తారు.

చేపలవేట

ఆహార సమస్య